www.nagaranijam.com
RNI NO : APTEL/2013/54450

నగరనిజం
తెలుగు దినపత్రికలో పనిచేయుటకు విలేకరులు కావలెను ఆసక్తి ఉన్నవారు ఈ క్రింది నెంబర్ ఫోన్‌కి చేయగలరు : ☎8247467562
Email Id : nagaranijam@gmail.com
Website : www.nagaranijam.com

# నగరనిజం

www.nagaranijam.com
అక్షరనిజం నగరనిజం
తెలుగు దిన పత్రిక
NN NEWS నగరనిజం

| సంపుటి : 13 | సంచిక : 161 | రంగారెడ్డి | సంపాదకులు : ఏలె. పురుషోత్తం | 1 సోమవారం, సెప్టెంబర్ 2025 | పేజీలు : 4+ | ₹ 3 |
|---|---|---|---|---|---|---|
| Volume : 13 | Issue : 161 | Rangareddy | Editor : Yela.Purushotham | 1 Monday ,September 2025 | Pages : 4 + | Price : 3/- |

Published From Rangareddy,Circulated by Hyderabad, Nalgonda, Khammam, Karimnagar, Warangal, Mahaboobnagar, Medak, Nizamabad, Adilabad

## ఆపరేషన్ సింధూర్ తో ప్రపంచానికి భారత్ సత్తా

# ఏమిటో తెలిసింది



- గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ
- శంషాబాద్ (మం) లోని శ్రీరామ నగరం వద్ద నేత్ర విద్యాలయ 18వ వార్షికోత్సవ వేడుకల్లో పాల్గొన్న గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ
- గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ కు మంగళ శాసనాలు అందజేసిన త్రిదండి
- చిన్న జీయర్ స్వామి
- నేత్ర విద్యాలయ విద్యార్థుల కృషిని అభినందించిన గవర్నర్






**రాజేంద్రనగర్, ఆగస్టు 31 (నగరనిజం ప్రతినిధి):** ఆపరేషన్ సింధూర్ ద్వారా శత్రు దేశం పాకిస్తాన్ తో పాటు ప్రపంచానికి భారతదేశం సత్తా ఏమిటో రుచి చూపించామని తెలంగాణ గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ పేర్కొన్నారు. కాశ్మీర్ ఉగ్రదాడి ఘటనకు ప్రతీకారంగా భారత ప్రభుత్వం చేపట్టిన ఆపరేషన్ సింధూర్ తో పాకిస్తాన్ కు గుణపాఠం చెప్పినట్లు అయిందని గవర్నర్ వ్యాఖ్యానించారు. ఆదివారం నాడు రంగారెడ్డి జిల్లా శంషాబావేడుకలకు ముచ్చింతల్ లోని శ్రీరామనగరం వద్ద నేత్ర విద్యాలయ 18వ ఫౌండేషన్ వేడుకలకు గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా త్రిదండి చిన్న జీయర్ స్వామి సారధ్యంలో ఆలయ వేద పండితులు పూర్ణకుంభంతో గవర్నర్ కు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం త్రిదండి చిన్న జీయర్ స్వామి పర్యవేక్షణలో జరిగిన కార్యక్రమంలో మాట్లాడిన గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ.... సనాతన హిందూ ధర్మ పరిరక్షణ కోసం త్రిదండి చిన్న జీయర్ స్వామి చేస్తున్న కృషి అమోఘమని ప్రశంసించారు. ప్రపంచానికి మార్గ నిర్దేశం చేసిన సమతా మూర్తి శ్రీ రామానుజాచార్యుల అడుగుజాడల్లో నడుస్తూ సనాతన హిందూ ధర్మ పరిరక్షణ కోసం చిన్న జీయర్ స్వామి ఎంతగానో కృషి చేస్తున్నారని గవర్నర్ ప్రశంసల జల్లు కురిపించారు. తాను తెలంగాణ గవర్నర్ గా పదవీ బాధ్యతలు చేపట్టాక ఇప్పటివరకు రెండోసార్లు త్రిదండి శ్రీమన్నారాయణ చిన్న జీయర్ స్వామిని కలుసుకోవడం జరిగిందన్న గవర్నర్.... స్వామీజీని కలుసుకోవడం ద్వారా తాను ఎంతో ప్రేరణ పొందానని గుర్తు చేసుకున్నారు. త్రిదండి చిన్న జీయర్ స్వామి అమెరికా, లండన్ వంటి అనేక దేశాల్లో పర్యటిస్తూ సనాతన హిందూ ధర్మంతో పాటు హిందూ సంస్కృతి సాంప్రదాయాలను ప్రపంచానికి చాటుతున్నారని గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ అభినందించారు. ప్రపంచ దేశాల్లో దేశం తరపున



అంబాసిడర్లు ఉంటారని అయితే ధర్మరక్షణ కోసం కృషి చేస్తున్న చిన్న జీయర్ స్వామి లాంటివారు దేశం తరఫున నిజమైన అంబాసిడర్లు అని గవర్నర్ కొనియాడారు. ఆపరేషన్ సింధూర్ అంశాన్ని కళ్లకు కడుతూ నేత్ర విద్యాలయ విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమం పై గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ ప్రశంసలు జల్లు కురిపించారు. రామాయణం నుండి మొదలుకొని మహాభారతం వరకు జరిగిన యుద్ధాలన్నీ అధర్మానికి వ్యతిరేకంగా జరిగినవేనని, అధర్మంపై ధర్మం దే అంతిమ విజయమన్న నగ్న సత్యాన్ని రామాయణ, మహాభారత యుద్ధాలు నిరూపించాయని గవర్నర్ వివరించారు. ఇటీవల జరిగిన ఆపరేషన్ సింధూర్ కూడా అధర్మంపై జరిగిన పోరాటమేనన్న గవర్నర్ జిష్ణుదేవ్వర్మ.... ఈ పోరాటంలో అంతిమ విజయం ధర్మానిదే అని చెప్పుకొచ్చారు. నరేంద్ర మోడీ సార్థ్యం లోని భారత ప్రభుత్వం చేపట్టిన ఆపరేషన్ సింధూర్ ద్వారా శత్రు దేశం పాకిస్తాన్ తో పాటు ప్రపంచ దేశాలకు భారత శక్తి సామర్థ్యాలు ఏమిటో రుచి చూపించామని జిష్ణు దేవ్ వర్మ




పేర్కొన్నారు. ఆపరేషన్ సిందూర్ పాకిస్తాన్ కు గుణపాఠం వంటిదని ఆయన అభిప్రాయపడ్డారు. మరోవైపు త్రిదండి చిన్న జీయర్ స్వామి సారథ్యంలో నేత్ర విద్యాలయ విద్యార్థులను తీర్చిదిద్దుతున్న తీరును గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ ఎంతగానో ప్రశంసించారు. చిన్న జీయర్ స్వామితో కలిసి నేత్ర విద్యాలయ 18వ ఫౌండేషన్ వేడుకల్లో పాల్గొనడం సంతోషంగా ఉందన్నారు గవర్నర్. ఈ కార్యక్రమంలో త్రిదండి శ్రీమన్నారాయణ చిన్న జీయర్ స్వామి, అహోబిల జీయర్ స్వామి, రామనాథ జీయర్ స్వామి, జీవా అధ్యక్షుడు లక్ష్మీ నరసింహారావు, జీవా కార్యదర్శి సీ.పురుషోత్తం రావు తదితరులు పాల్గొన్నారు.



# ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో జస్టిస్ సుదర్శన్ రెడ్డి విజయం ఖాయం

- కాంగ్రెస్ నేత గడ్డం శేఖర్ యాదవ్
- ఇండియా కూటమి ఉపరాష్ట్రపతి అభ్యర్థి జస్టిస్ సుదర్శన్ రెడ్డిని ఘనంగా సన్మానించిన గడ్డం శేఖర్ యాదవ్
- దక్షిణాది పర్యటన ముగించుకొని హైదరాబాద్ చేరుకున్న ఉపరాష్ట్రపతి అభ్యర్థి జస్టిస్ సుదర్శన్ రెడ్డి
- విమానాశ్రయంలో ఘనంగా స్వాగతం పలికిన శంషాబాద్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కాంగ్రెస్ గడ్డం శేఖర్ యాదవ్





**రాజేంద్రనగర్, ఆగస్టు 31 (నగరనిజం ప్రతినిధి):** ఇండియా కూటమి ఉపరాష్ట్రపతి అభ్యర్థి జస్టిస్ బి సుదర్శన్ రెడ్డి ని ఘనంగా సన్మానించారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా దక్షిణాది పర్యటనను ముగించుకొని ఆదివారం నాడు హైదరాబాద్ చేరుకున్నారు ఉపరాష్ట్రపతి అభ్యర్థి జస్టిస్ బి సుదర్శన్ రెడ్డి. ఈ మేరకు శంషాబాద్ విమానాశ్రయంలో ఆయనకు మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గడ్డం శేఖర్ యాదవ్ ఘనంగా స్వాగతం పలికారు. శాలువా కప్పి పుష్ప గుచ్ఛం అందించి అభినందనలు తెలిపారు. ఇండియా కూటమి ఉపరాష్ట్రపతి అభ్యర్థిగా పోటీ చేస్తున్న జస్టిస్ బి సుదర్శన్ రెడ్డి ఢిల్లీలో నామినేషన్ దాఖలు చేసిన అనంతరం తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాల్లో పర్యటించారు. ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో తనకు మద్దతు ఇచ్చి గెలిపించాల్సిందిగా ఇండియా కూటమి పార్టీలను కోరుతూ ఆయన దక్షిణాది రాష్ట్రాల్లో పర్యటిస్తూ వస్తున్నారు. ఈ మేరకు దక్షిణాది పర్యటన ముగించుకొని ఆదివారం నాడు హైదరాబాద్ చేరుకున్నారు జస్టిస్ బి సుదర్శన్ రెడ్డి. ఈ నేపథ్యంలో హైదరాబాద్ చేరుకున్న ఉపరాష్ట్రపతి అభ్యర్థి జస్టిస్ బి సుదర్శన్ రెడ్డికి శంషాబాద్ విమానాశ్రయంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గడ్డం శేఖర్ యాదవ్ ఘనంగా స్వాగతం పలికి సన్మానించారు. ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో ఇండియా కూటమి అభ్యర్థిగా సుదర్శన్ రెడ్డి విజయం సాధించడం ఖాయమని ఈ సందర్భంగా గడ్డం శేఖర్ యాదవ్ విశ్వాసం ప్రకటించారు. తెలుగు రాష్ట్రాలకు చెందిన న్యాయ కోవిదుడు జస్టిస్ సుదర్శన్ రెడ్డికి అన్ని రాజకీయ పక్షాలు అండగా నిలిచి గెలిపించాల్సిన అవసరం ఎంతైనా ఉందని గడ్డం శేఖర్ యాదవ్ అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ క్రమశిక్షణ సంఘం అధ్యక్షుడు మల్లు రవి, రాజ్యసభ సభ్యుడు అనిల్ కుమార్ యాదవ్, బలరాం నాయక్, సురేష్ షట్కర్, ప్రభుత్వ సలహాదారు వేణుగోపాల్, ఫుడ్ కార్పొరేషన్ చైర్మన్ ఎంఏ ఫయుం బాయ్, రంగారెడ్డి జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు నాగేందర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి గౌరీ సతీష్, కాంగ్రెస్ నేతలు చందు యాదవ్ మహేష్ బాబు, శ్రీనాథ్, శివ తదితరులు పాల్గొన్నారు.

## మాజీ క్రికెటర్ అజారుద్దీన్ కు మంత్రి పదవి?

- ఎమ్మెల్సీగా టీమిండియా మాజీ కెప్టెన్ అజారుద్దీన్
- గవర్నర్ కోటాలో నామినేట్ చేస్తూ తెలంగాణ కేబినెట్ నిర్ణయం
- త్వరలో జరగనున్న మంత్రివర్గ విస్తరణలో చోటు దక్కే అవకాశం
- కేబినెట్‌లో ముస్లిం ప్రాతినిధ్యం లేదన్న విమర్శలకు చెక్
- జూబ్లీహిల్స్ ఉప ఎన్నికపై దృష్టి పెట్టిన వేళ అనూహ్య పరిణామం
- సుప్రీంకోర్టు తీర్పుతో ఖాళీ అయిన స్థానంలో అజార్‌కు అవకాశం



**రాజేంద్రనగర్, ఆగస్టు 31 (నగరనిజం ప్రతినిధి):** భారత క్రికెట్ జట్టు మాజీ కెప్టెన్, తెలంగాణ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ మహమ్మద్ అజారుద్దీన్‌కు రాష్ట్ర రాజకీయాల్లో కీలకమైన అవకాశం దక్కబోతోంది. ఆయన్ను గవర్నర్ కోటాలో శాసనమండలి సభ్యుడిగా (ఎమ్మెల్సీ) నామినేట్ చేస్తూ రాష్ట్ర కేబినెట్ కీలక నిర్ణయం తీసుకుంది. ఈ పరిణామంతో, త్వరలో జరగనున్న మంత్రివర్గ విస్తరణలో అజారుద్దీన్‌కు చోటు కల్పించడం దాదాపు ఖాయమని రాజకీయ వర్గాల్లో జోరుగా చర్చ జరుగుతోంది. జూబ్లీహిల్స్ అసెంబ్లీ స్థానానికి జరగనున్న ఉప ఎన్నికలో కాంగ్రెస్ అభ్యర్థిగా తానే బరిలో ఉంటానని కొద్ది వారాల క్రితం అజారుద్దీన్ ప్రకటించిన నేపథ్యంలో, తాజా కేబినెట్ నిర్ణయం అందరినీ ఆశ్చర్యానికి గురిచేసింది. అయితే, పార్టీ నాయకత్వం ఆయన్ను ఒప్పించి ఎమ్మెల్సీ పదవికి అంగీకరింపజేసినట్లు తెలుస్తోంది. కేబినెట్ నిర్ణయంపై అజారుద్దీన్ కూడా స్పందించారు. "గవర్నర్ కోటాలో నన్ను ఎమ్మెల్సీగా నామినేట్ చేయాలని కేబినెట్ నిర్ణయించడం చాలా గౌరవంగా భావిస్తున్నాను. రాష్ట్రానికి చిత్తశుద్ధితో సేవ చేసేందుకు నేను కట్టుబడి ఉన్నాను" అని ఆయన 'ఎక్స్' వేదికగా కాంగ్రెస్ అధిష్ఠానానికి కృతజ్ఞతలు తెలిపారు.

### ముస్లిం ప్రాతినిధ్యం కోసమేనా?

రేవంత్ రెడ్డి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 20 నెలలు కావస్తున్నా మంత్రివర్గంలో ముస్లింలకు ప్రాతినిధ్యం కల్పించకపోవడంపై తీవ్ర విమర్శలు వెల్లువెత్తాయి.

మిగతాది 4లో

నగరనిజం

1 సోమవారం, సెప్టెంబర్ 2025

## గణేష్ నిమజ్జనం వేడుకల్లో చిందులతో ఆకట్టుకున్న మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డి





షాద్నగర్ ప్రతినిధి ఆగస్టు 31 నగర నిజం వినాయక చవితి ఉత్సవాల్లో భాగంగా 5వ రోజు షాద్ నగర్ లో జరిగిన నిమజ్జన వేడుకలలో భాగంగా షాద్ నగర్ మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డి, కొత్తూరు మాజీ జెడ్పిటిసి మామిడి శ్యాంసుందర్ రెడ్డి, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కే చెన్నయ్య, యువ నాయకుడు మురళీమోహన్ అప్పి, ప్రతాప్ రెడ్డి వ్యక్తిగత కార్యదర్శి నాగరాజ్ తదితరులు పాల్గొన్నారు యువత పెద్ద ఎత్తున హాజరయ్యారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన బ్యాండు మేళాలు మ్యూ జిక్ సిస్టం మధ్య మాజీ ఎమ్మెల్యే ప్రతాప్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి శ్యాంసుందర్ రెడ్డి తదితరులు చిందులతో అలరించారు. మాజీ ఎమ్మెల్యే ప్రతాప్ రెడ్డి కార్యాలయంలో ఏర్పాటుచేసిన గణేష్ మండపం సందర్భంగా గత ఐదు రోజులుగా పూజలు అందుకున్న గణనాథుడు ఈరోజు నిమజ్జనానికి తరలిస్తున్నట్లు వ్యక్తిగత కార్యదర్శి నాగరాజు తెలిపారు. ఈ సందర్భంగా యువత డ్రెస్ కోడ్ వేడుకల్లో అలరించింది. ఆటపాటలతో భక్తిశ్రద్ధలతో వినాయక మహారాజుని నిమజ్జనానికి తరలించారు.

## అంగన్వాడి టీచర్ల పని భారాన్ని తగ్గించాలి

- సీఐటీయూ మున్సిపల్ కన్వీనర్ ఏల్లేష్
- అంగన్వాడి యూనియన్ సెక్టార్ కమిటీ ఎన్నిక



**ఇబ్రహీంపట్నం, ఆగస్టు 31 ( నగరనిజం ) :** అంగన్వాడిల పని భారాన్ని తగ్గించాలని సీఐటీయూ మున్సిపల్ కన్వీనర్ చింతపట్ల ఎల్లెష్ డిమాండ్ చేశారు. ఆదివారం ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలోని పాషా, నరహరి స్మారక కేంద్రంలో అంగన్వాడీ టీచర్ల సమావేశం నిర్వహించారు. అనంతరం నూతన సెక్టార్ కమిటీని ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా సీఐటీయూ ఇబ్రహీంపట్నం మున్సిపల్ కన్వీనర్ చింతపట్ల ఎల్లేశ మాట్లాడుతూ... అంగన్వాడి టీచర్ల పని భారాన్ని తగ్గించాలని డిమాండ్ చేశారు. ఐసిడిఎస్ కు సంబంధంలేని ఈకేవైసీనీ రద్దు చేయాలని, పోషన్ ట్రాకర్ లేదా ఎన్హెచ్టిఎస్ యాప్లలో ఏదైనా ఒకటే అమలు చేయాలని, ప్రీ ప్రైమరీ పాఠశాలలు నిర్వహణ అంగన్వాడీ సెంటర్లకు అప్పజెప్పాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అంగన్ వాడిల సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరారు. ఇబ్రహీంపట్నం సెక్టార్ అంగన్వాడి అధ్యక్షురాలుగా జి.బాలమణి, కార్యదర్శిగా అండాలు, కోశాధికారి ఐలమ్మ, ఉపాధ్యక్షురాలుగా పద్మ, లక్ష్మమ్మ, నాగరాణి, సహాయ కార్యదర్శిలుగా అండాలు, భారతమ్మ, తదితరులను ఎన్నుకున్నారు. అంగన్వాడి టీచర్ల సమస్యలపై సీఐటీయూ అలుపెరుగని పోరాటం చేస్తుందని వాటి పరిష్కారం కోసం కృషి చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు బోడ.యాదగిరి, ఇబ్రహీంపట్నం సెక్టార్ అంగన్వాడి టీచర్లు, తదితరులు పాల్గొన్నారు.

# ఆధ్యాత్మికతకు నిలయం వివేకానంద కాలనీ





- శంషాబాద్ ఏసీపీ శ్రీకాంత్ గౌడ్
- హిందూ వికాస గణేష్ ఉత్సవ కమిటీ పై ఏసీపీ శ్రీకాంత్ గౌడ్ ప్రశంసల జల్లు
- వినాయక నవరాత్రి ఉత్సవాల్లో ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఏసీపీ శ్రీకాంత్ గౌడ్

**రాజేంద్రనగర్, ఆగస్టు31 (నగరనిజం ప్రతినిధి):** భారతీయ సంస్కృతి, సాంప్రదాయాలను ప్రతిబింబించేలా ఆధ్యాత్మికతకు శంషాబాద్ లోని వివేకానంద కాలనీ నిలయంగా మారిందని శంషాబాద్ ఏసీపీ శ్రీకాంత్ గౌడ్ అభిప్రాయపడ్డారు. మట్టి వినాయకుడిని ప్రతిష్టించడం ద్వారా పర్యావరణ పరిరక్షణ విషయంలో ప్రజలను చైతన్యవంతులను చేయడానికి వివేకానంద కాలనీ లోని శ్రీ హిందూ వికాస గణేష్ ఉత్సవ కమిటీ చేస్తున్న కృషి అభినందనీయమన్నారు. ఈ మేరకు కమిటీ అధ్యక్షుడు రఘునాథరెడ్డి కృషిని ఎంతగానో అభినందించారు ఏసీపీ శ్రీకాంత్ గౌడ్ . రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని వివేకానంద కాలనీ లో హిందూ వికాస గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వరసిద్ధి వినాయకుడి పూజా కార్యక్రమంలో శంషాబాద్ఏసీపీ శ్రీకాంత్ గౌడ్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ మేరకు శంషాబాద్ ఏసీపీ శ్రీకాంత్ గౌడ్ తో పాటు ఏసీపీ భాస్కర్ గౌడ్, ఏసీపీ అమృతా రెడ్డి, శంషాబాద్ ఆర్.జి.ఐ.ఏ ఇన్స్పెక్టర్ బాలరాజు, సంగారెడ్డి ఇన్స్పెక్టర్ మహేష్ గౌడ్, ఇన్స్పెక్టర్ కిరణ్ బిల్లా, డాక్టర్ యుగంధర్, డాక్టర్ నరసింహ తదితర అధికారుల బృందం.... శ్రీ వరసిద్ధి వినాయక నవరాత్రి పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ మేరకు స్వామివారికి వారు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడిన శంషాబాద్ ఏసీపీ శ్రీకాంత్ గౌడ్ ..... వినాయక నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని వివేకానంద కాలనీలో హిందూ వికాస గణేష్ ఉత్సవ కమిటీ నేతలు నిర్వహిస్తున్న ఆధ్యాత్మిక కార్యక్రమాల పట్ల ప్రశంసల జల్లు కురిపించారు.తాను గతంలో పని చేసిన అనేక ప్రాంతాల్లో వినాయక ఉత్సవాల్లో పాల్గొన్నానని, అయితే ఈ తరహా ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహించడం చూడలేదని ఏసీపీ శ్రీకాంత్ గౌడ్ అభిప్రాయపడ్డారు. ఆధ్యాత్మిక కార్యక్రమాలతో ప్రజల్లో భక్తి భావాన్ని నింపుతూనే హిందూ సంస్కృతి సాంప్రదాయాలను కాపాడడానికి హిందూ వికాస గణేష్ ఉత్సవ కమిటీ చేస్తున్న కృషి పట్ల ఆయన ప్రశంసల జల్లు కురిపించారు. మరోవైపు పర్యావరణ పరిరక్షణ బాధ్యత ప్రతి ఒక్కరిదన్న విషయాన్ని ఏ ఒక్కరూ మర్చిపోరాదని ఏసీపీ శ్రీకాంత్ గౌడ్ గుర్తు చేశారు. ఈ తరుణంలో ఒకవైపు ప్రజల్లో భక్తి భావాన్ని నింపుతూనే మట్టి గణపతిని ప్రతిష్టించి పూజించడం ద్వారా పర్యావరణ పరిరక్షణ పై హిందూ వికాస గణేష్ ఉత్సవ కమిటీ సమాజానికి చక్కని సందేశం ఇచ్చిందని ఆయన కొనియాడారు. ఇందుకోసం కృషి చేస్తున్న హిందూ వికాస గణేష్ ఉత్సవ కమిటీ అధ్యక్షుడు రఘునాథ్ రెడ్డిని ఏసీపీ శ్రీకాంత్ గౌడ్ అభినందించారు. సమాజంలోని ప్రతి ఒక్కరు వివేకానంద కాలనీలోని హిందూ వికాస గణేష్ ఉత్సవ కమిటీని ఆదర్శంగా తీసుకొని సమాజ శ్రేయస్సు కోసం కృషి చేయాలని ఏసీపీ శ్రీకాంత్ గౌడ్ పిలుపునిచ్చారు.

### అలరించిన విజయవల్లి భరద్వాజ కూచిపూడి నృత్య ప్రదర్శన

ఈ సందర్భంగా విజయవల్లి భరద్వాజ ఆధ్వర్యంలో శాంకరి నాట్యస్థల్ వారు నిర్వహించిన అద్భుత కూచిపూడి నృత్య ప్రదర్శన ఆహుతులను కట్టి పడేసింది.

600 మందికి అన్నదానం గణేష్ నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని వేడుకల్లో పాల్గొన్న 600 మంది భక్తులకు హిందూ వికాస కనీస ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో అన్నదానం నిర్వహించారు.పోలీసు అధికారులను ఘనంగా సన్మానించిన రఘునాథరెడ్డి. వివేకానంద కాలనీ లో నిర్వహిస్తున్న వినాయక నవరాత్రి ఉత్సవాల్లో పాల్గొనేందుకై విచ్చేసిన శంషాబాద్ ఏసీపీ శ్రీకాంత్ గౌడ్ తో పాటు ఏసీపీలు భాస్కర్ గౌడ్, అమృత రెడ్డి, ఇన్స్పెక్టర్లు బాలరాజు (ఆర్.జి.ఐ.ఏ), మహేష్ గౌడ్ (సంగారెడ్డి), కిరణ్ బిల్లాను హిందూ వికాస గణేష్ ఉత్సవ కమిటీ అధ్యక్షుడు రఘునాథరెడ్డి శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు. అదేవిధంగా డాక్టర్ యుగేందర్, డాక్టర్ నరసింహా ను సైతం ఆయన ఘనంగా సన్మానించారు. అనంతరం వేద పండితుల చేత అధికారులకు ఆశీర్వచనం తో పాటు తీర్థ ప్రసాదాలు అందజేశారు.





## వాడవాడలా పూజలు అందుకుంటున్న గణనాథుడు

ఇబ్రహీంపట్నం, ఆగస్టు 31 ( నగరనిజం ) : గణేష్ నవరాత్రి ఉత్సవాలలో భాగంగా పెద్ద అంబర్పేట మున్సిపాలిటీ 4వ వార్డులోని బ్యాంక్ కాలనీ ఫేస్-1, ఫేస్-2, యాదాద్రి నగర్, సాయినగర్ కాలనీ ఫేస్-3 పలు గణేష్ మండపాలను కమిటీ సభ్యుల ఆహ్వానం మేరకు తాజా మాజీ కౌన్సిలర్ వడ్డేపల్లి విద్యా విజేందర్ రెడ్డి గణనాథుడిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆ గణనాధుని ఆశీస్సులు కాలనీల వాసులపై ఉండాలని కోరినట్లు తెలిపారు. నవరాత్రి ఉత్సవాలలో తాము భాగస్వాములు కావడం సంతోషంగా ఉందన్నారు. అనంతరం పలు కాలనీల వాసులు వడ్డేపల్లి విద్యా విజేందర్ రెడ్డిని శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో కాలనీ వాసులు, కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## విఘ్నేశ్వరుని దయతో ప్రజలంతా సుభిక్షంగా ఉండాలి

- యాచారం మాజీ ఎంపీపీ రాచర్ల వెంకటేశ్వర్లు
- అమ్మోరు తోట కాలనీలో అన్నదానం కార్యక్రమం
- గణనాధునికి ప్రసన్న - రాఘవేందర్ కుటుంబ సభ్యుల పూజలు



**ఇబ్రహీంపట్నం, ఆగస్టు 31 ( నగరనిజం ) :** ప్రజలందరూ దైవ సన్మార్గంలో నడిచినట్లయితే శాంతి ముక్తి మార్గం లభిస్తుందని, ఆ విఘ్నేశ్వరుని దయతో ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని యాచారం మాజీ ఎంపీపీ రాచర్ల వెంకటేశ్వర్లు ఆకాంక్షించారు. యాచారం మండల పరిధిలోని నందివనపర్తి గ్రామంలోని అమ్మోరు తోట కాలనీ ఆధ్వర్యంలో గత 20 సంవత్సరాలుగా కాలనీలో గణేష్ నవరాత్రి ఉత్సవాలు చాలా ఘనంగా నిర్వహిస్తున్నారు. నవరాత్రుల ఉత్సవాల భాగంగా ప్రతిష్టించిన గణనాథుడికి గుండె ప్రసన్న - రాఘవేందర్ కుటుంబ సభ్యులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అన్నదానం చేశారు. గుండె ప్రసన్న రాఘవేందర్ అన్నదాన కార్యక్రమం పూజా కార్యక్రమానికి మాజీ ఎంపీపీ రాచర్ల వెంకటేశ్వర్లు, మూడేడ్ల వెంకటరెడ్డి హాజరై మాట్లాడుతూ... అన్ని దానాలలో అన్నదానం గొప్పదని తెలిపారు. అన్నదాన కార్యక్రమం నిర్వహించడం చాలా సంతోషకరంగా ఉందని పేర్కొన్నారు. అదేవిధంగా ప్రజలందరూ భక్తిశ్రద్ధలతో సంతోషంగా పండుగ జరుపుకోవాలని పేర్కొన్నారు. యువత కూడా ఆధ్యాత్మిక కార్యక్రమంలో పాలుపంచుకోవడం సంతోషంగా ఉందన్నారు. కులమతాలకతీతంగా వినాయక చవితి ఉత్సవాలు జరుపుకోవాలని పిలుపునిచ్చారు. ఆధ్యాత్మిక భావంతో మానసిక శక్తి సిద్ధించడంతో పాటు సేవాదృక్పథం అలవడుతుందని, గ్రామాలలో స్నేహపూర్వక వాతావరణం నెలకొంటుందన్నారు. వినాయక చవితి నవరాత్రులు ప్రతి ఒక్కరూ భక్తి,శ్రద్ధలతో జరుపుకుంటూ లోక కళ్యాణార్థం, క్షేమం కోసం పూజలు, అన్నదానాలు నిర్వహించడం ఆనందంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో నెర్ర శ్రీశైలం, షాహిద్, భూపతి రామకృష్ణ, పెరుమల్ల విక్రమ్, వంశీ, శెట్టిమళ్ళ శ్రీకాంత్, శ్రీనాథ్, పంబాల మధుకర్, శివాజీ, తెలగమళ్ళ రాజేందర్, ప్రశాంత్, కర్ణాకర్, శివ, అఖిల్, గుండె మధు, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.



## యూరియా అందించడంలో ప్రభుత్వం విఫలం

- యూరియా రైతులకు సకాలంలో అందించాలి
- రైతులకు అవసరమైన యూరియా అందుబాటులో ఉంచాలి
- బీఆర్ఎస్ సీనియర్ నాయకులు డైరెక్టర్ జక్క రాంరెడ్డి



ఇబ్రహీంపట్నం, ఆగస్టు 31 ( నగరనిజం ) : రైతులకు యూరియా అందించడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందని బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, తుర్కయాంజాల్ రైతు సేవా సహకార సంఘం డైరెక్టర్ జక్క రాంరెడ్డి దుయ్యబట్టారు. ఈ సందర్భంగా ఆదివారం ఆయన ఒక ప్రకటనలో మాట్లాడుతూ... రాష్ట్ర వ్యాప్తంగా యూరియా కొరతతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వాపోయారు. రైతులు రోజుల తరబడి ఎరువుల కోసం క్యూలలో నిలబడి అవస్థలు పడుతున్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదని అన్నారు. ఈ పరిస్థితి పూర్తిగా ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యానికి నిదర్శనం అన్నారు. కాంగ్రెస్ అసమర్థ పాలన వల్లే రాష్ట్రంలో యూరియా కొరత ఏర్పడిందని విమర్శించారు. ఎరువులను సమయానికి రప్పించడంలో ప్రభుత్వం విఫలమైందన్నారు. యూరియా నిల్వలు ముందుగానే చేయకుండా ప్రభుత్వం నిర్లక్ష్యం చేసిందని ఆరోపించారు. సీఎం రేవంత్ రెడ్డికి రైతుల సమస్యలు అసలు పట్టింపే లేదని అన్నారు. రైతుల కోసం సీఎం సమయానికి నిర్ణయాలు తీసుకోవాలి కానీ, ఈ ప్రభుత్వం ఫోటోలు, ప్రచారాలతోనే బిజీగా ఉంటూ కాలయాపన చేస్తున్నారని ధ్వజమెత్తారు. కేంద్రం నుండి యూరియా కోటా రప్పించడంలో కాంగ్రెస్ నిర్లక్ష్యం చేసిందన్నారు. పేద రైతులు, కౌలు రైతులు ఎరువులు దొరకగా పంటలు నాశనం అవుతున్నాయని పేర్కొన్నారు. గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వ హాయంలో రైతు సంక్షేమానికి అధిక ప్రాధాన్యత ఇచ్చిందని చెప్పారు. సమయానికి యూరియా విత్తనాలు అందించి రైతుబంధు, రైతు బీమా, ఉచిత కరెంటుతో రైతులకు అండగా నిలిచిందని చెప్పారు. కానీ రాష్ట్రంలో నేటి పరిస్థితులు పూర్తి భిన్నంగా ఉన్నాయని, రైతుకు కనీసం యూరియా దొరకడం లేదన్నారు. దళారులు బ్లాక్ మార్కెట్లో అధిక ధరలకు అమ్ముతున్నారని, దళారీ వ్యవస్థను సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యక్షంగా ప్రోత్సహిస్తున్నారని విమర్శించారు. క్యూ లైన్ లో నిలబడి యూరియా కోసం పడిగాపులు కాస్తున్న పరిస్థితి దాపురించిందన్నారు. సీఎం రేవంత్ రెడ్డి వల్లే రాష్ట్రం దివాలా తీసిందన్నారు. కాంగ్రెస్ నాయకుల మాటలు కోటలు దాటిన చేష్టలు మాత్రం గుండు సున్నా అని ఆరోపించారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి రైతులకు సరిపడ యూరియాను అందుబాటులో ఉంచాలని, రైతాంగానికి యూరియాను అందించాలని డిమాండ్ చేశారు.

నగరనిజం

1 సోమవారం, సెప్టెంబర్ 2025

# వినాయక ఉత్సవాలు హైందవ సంస్కృతికి ప్రతీక

- మల్లికార్జున యాదవ సంఘం అధ్యక్షుడు నానావల్ కుమార్ యాదవ్
- శంషాబాద్ (మం) లోని నర్ఖూడ లో శ్రీ మల్లికార్జున యాదవ సంఘం ఆధ్వర్యంలో వైభవంగా గణేష్ నవరాత్రి వేడుకలు
- భక్తులకు అన్నదానం నిర్వహించిన నానావల్ కుమార్ యాదవ్



రాజేంద్రనగర్, ఆగస్టు 31 (నగరనిజం ప్రతినిధి): శ్రీ వినాయక నవరాత్రి ఉత్సవాలు భారతీయ సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతీక వంటివని శ్రీ మల్లికార్జున యాదవ సంఘం అధ్యక్షుడు నానావల్ కుమార్ యాదవ్ అభిప్రాయపడ్డారు. వినాయక నవరాత్రి ఉత్సవాలతో గ్రామాల్లో ఎక్కడ చూసినా సరే ఆధ్యాత్మిక శోభ వెల్లివిరుస్తోందని ఆయన పేర్కొన్నారు. మరోవైపు వినాయక నవ రాత్రి ఉత్సవాల సందర్భంగా ప్రజలకు అన్నదానం నిర్వహించడం గొప్ప సంస్కృతి అని కుమార్ యాదవ్ చెప్పారు. రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలం లోని నర్ఖూడ వద్ద శ్రీ మల్లికార్జున యాదవ సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వినాయక నవరాత్రి ఉత్సవాలు ఆదివారం నాటికి ఐదో రోజుకు చేరుకున్నాయి. ఈ సందర్భంగా మల్లికార్జున యాదవ సంఘం అధ్యక్షుడు నానావల్ కుమార్ యాదవ్ భక్తులకు అన్నదానం నిర్వహించారు.కుల మతాలతో పాటు పార్టీలకు అతీతంగా రాజకీయ నాయకులు, ప్రజాప్రతినిధులు తరలివచ్చి ఈ వేడుకలో పాల్గొన్నారు. శంషాబాద్ మండల్ మాజీ జెడ్పిటిసి నీరటి తన్వీరాజు ముదిరాజ్, శంషాబాద్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గడ్డం శేఖర్ యాదవ్, గులాబీ పార్టీ సీనియర్ నేత, మల్కారం సహకార బ్యాంక్ చైర్మన్ బూర్కుంట సతీష్,బీజేపీ సీనియర్ నేత నాగేష్ గౌడ్, కాంగ్రెస్ నేత నీరటి శేఖర్ ముదిరాజ్, స్థానిక మాజీ సర్పంచ్ సున్నిగంటి సిద్దులు, మాజీ ఎంపిటిసి గౌతమి అశోక్, గౌడ సంఘం అధ్యక్షుడు కుమార్ గౌడ్ తదితర నాయకులు పెద్ద ఎత్తున తరలివచ్చి గణనాథుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. వీరికి ఘనంగా స్వాగతం పలికిన నానావల్ కుమార్ యాదవ్... శాలువా కప్పి ఘనంగా సన్మానించి తీర్థ ప్రసాదాలు అందజేశారు.

### ప్రజలకు అన్నదానం నిర్వహించిన నానావల్ కుమార్ యాదవ్

గణేష్ నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని మల్లికార్జున యాదవ సంఘం అధ్యక్షుడు నానావల్ కుమార్ యాదవ్ ఆధ్వర్యంలో ప్రజలకు అన్నదానం నిర్వహించారు. ప్రజలు పెద్ద ఎత్తున తరలివచ్చి అన్న ప్రసాదం స్వీకరించారు. ఈ సందర్భంగా మాట్లాడిన నానావల్ కుమార్ యాదవ్.... వినాయక నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని ప్రజలకు అన్నదానం నిర్వహించడం సంతోషంగా ఉందన్నారు. ప్రజలంతా సంస్కృతి, సాంప్రదాయాలతో వినాయక నవరాత్రి ఉత్సవాలను అత్యంత భక్తిశ్రద్ధలతో జరుపుకుంటున్నారని చెప్పారు. వినాయక నవరాత్రి ఉత్సవాల నేపథ్యంలో గ్రామాల్లో ఎక్కడ చూసినా సరే ఆధ్యాత్మికత వాతావరణం నెలకొందన్నారు. వినాయక నవరాత్రి ఉత్సవాలు భారతీయ సంస్కృతి సాంప్రదాయానికి ప్రతీక వంటివని నానావల్ కుమార్ యాదవ్ అభిప్రాయపడ్డారు. వినాయక నవరాత్రి ఉత్సవాలు ఘనంగా నిర్వహించడానికి సహకరిస్తున్న ప్రతి ఒక్కరికి ఆయన పేరుపేరునా కృతజ్ఞతలు చెప్పారు. ఈ కార్యక్రమంలో స్థానిక నేతలు మెండే కుమార్ యాదవ్, జైహింద్, శేఖర్ యాదవ్, ఎం. శ్రీనివాస్, ఉపేందర్ యాదవ్, నానావల్ అంజయ్య, దన్నాడ బిక్షపతి, సంపత్ కుమార్ యాదవ్, దన్నాడ సాయి సందీప్ యాదవ్, సందీప్ యాదవ్, గుర్రంపల్లి జగదీష్, గుర్రంపల్లి కుమార్ సహా శ్రీ చైతన్య యూత్ క్లబ్, ముదిరాజ్ సంఘం, గౌడ సంఘం, హరిజన సంఘం యువజన సంఘాల నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.





# వెనకబడిన తరగతుల కోసం 42 శాతం బీసీల రిజర్వేషన్

- తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి గౌరీ సతీష్

మొయినాబాద్, ఆగష్టు 31(నగర నిజం): బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల కల్పనకు రాష్ట్ర శాసన సభలో ఏకతీర్మాణం కావడం బీసీలందరూ హర్షించదగ్గ విషయమని తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి గౌరీ సతీష్ అన్నారు. ఆదివారం ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర శాసన సభ వర్షాకాల సమావేశాలు రెండురోజులు ఆదివారంతోనే ముగిశాయని తెలిపారు. రాష్ట్రంలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించేందుకు కాంగ్రెస్ పార్టీ తీసుకువచ్చిన బిల్లులు రూపొందించిన సర్కార్ దానిని అసెంబ్లీలో అన్ని పార్టీలు కలిసి ఏకగ్రీవ తీర్మాణం చేయడం బీసీల వర్గానికి ఎంతో మేలు అని అన్నారు. సామాజిక తెలంగాణను ఇచ్చిన సోనియాగాంధీ కలలు తెలంగాణ రాష్ట్రంలో ఈరోజు అసెంబ్లీ సమావేశాల్లో సాకారం అయిందన్నారు.



తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీకి కామారెడ్డి డిక్లరేషన్లో చేసిన తీర్మాణానికి అనుగుణంగా అసెంబ్లీ సమావేశాలలో అన్ని పార్టీల సమక్షంలో బీసీలకు దారి చూపిందన్నారు. దీనికి ముఖ్యంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్రెడ్డి, ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, పొన్నం ప్రభాకర్రెడ్డిల కృషితో రిజర్వేషన్ల కల్పన రాష్ట్ర మంత్రి ఆమోదించి రాష్ట్ర శాసన సభలో అన్ని పార్టీతో ఏకతీర్మాణం చేసుకోవడం ఎంతో విశేషం అన్నారు. రానున్న ఎన్నికల్లో స్థానిక సంస్థలతో పాటు విద్యా, ఉద్యోగాలలో బీసీలకు చట్టబద్ధంగా 42 శాతం రిజర్వేషన్లు కల్పించేందుకు ఇది ఎంతో అవకాశం అన్నారు. బీసీ రిజర్వేషన్ల పెంపుకు ఎలాంటి అడ్డంకులు లేకుండా అన్ని పార్టీలు శాసన సభలో ఆమోదిస్తు హర్షం వ్యక్తం చేయడం తెలంగాణ అన్ని రాజకీయ పార్టీలకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. రానున్న స్థానిక సంస్థల్లో రిజర్వేషన్లు కొనసాగించే విదంగా ప్రభుత్వం అసెంబ్లీలో ఈ తీర్మాణం తీసుకురావడం జరిగిందన్నారు. ఇది తెలంగాణ రాష్ట్రంలోని బీసీ ముద్దుబిడ్డలకు ఎంతో పరిణామం అని ఆయన అన్నారు.

# గాంధీనగర్ కాలనీలో ఘనంగా అన్న దాన ప్రసాదం

- ముఖ్య అతిథులుగా మల్లెపూల శ్రీకాంత్



నగర నిజం న్యూస్ ఆగస్టు 31 జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధి గాంధీ నగర్ కాలనీ గల్లీకా గణేష్ యూత్ అసోసియేషన్ వారు ఘనంగా అన్నదానం కార్యక్రమం నిర్వహించారు ముఖ్య అతిథులుగా. కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మల్లెపూల శ్రీకాంత్ ఈ కార్యక్రమానికి హాజరు అయ్యారు పూజా కార్యక్రమాలు అనంతరం అన్నదాన కార్యక్రమంలో పాల్గొనడం ఈ కార్యక్రమాన్ని నిర్వహించిన వారు శ్రీకాంత్ రెడ్డి. మధు గౌడ్. ఈ కార్యక్రమానికి.నరసింహ.పందిరి శ్రీనివాస్. తోటి శ్రీనివాస్. భాస్కర్. శ్రీకాంత్ రెడ్డి. మధు గౌడ్. నవీన్. సాయి. రవీంద్ర. వినోద్. అరుణ్. ప్రణయ్. పెద్ద ఎత్తున భక్తులు కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు

# వినాయకుని ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలి.

**గల్లీకా గణేష్ యూత్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం.**

**ప్రత్యేక పూజలు నిర్వహించిన కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీకాంత్.**



జవహర్ నగర్ ఆగస్టు 31 ( నగర నిజం న్యూస్): జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని ఐదవ డివిజన్ గాంధీనగర్ "గల్లీ కా గణేష్ యూత్ అసోసియేషన్" ఆధ్వర్యంలో ఆదివారం అన్నదాత శ్రీకాంత్ రెడ్డి మధు గౌడ్ ఆధ్వర్యంలో మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మల్లెపూల శ్రీకాంత్ యాదవ్ హాజరై గణేశు నికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ మాట్లాడుతూ ఆదిదేవుడు విఘ్న వినాయకుడు చల్లని దీవెనలు ఇచ్చే బొజ్జ గణపయ్యను పూజించడం పూర్వజన్మ సుకృతంగా భావిస్తున్నానని, ఆ గణేష్ ని ఆశీస్సులు జవహర్ నగర్ ప్రజలందరిపై ఉండాలని మనస్ఫూర్తిగా ఆ విగ్నేష్ ని కోరుకున్నట్టు తెలిపారు. అన్ని దానాల్లోకెల్లా అన్నదానమే గొప్పదని అన్నం పరబ్రహ్మ స్వరూపమని గల్లికా గణేష్ యూత్ అసోసియేషన్ సభ్యుల సహకారం వారి సమైక్యత గొప్పదని వారు ఇలాంటి ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహించాలని తద్వారా సేవా కార్యక్రమాల్లో యువత ముందుండాలని పిలుపునిచ్చారు. అనంతరం కాలనీ ప్రజలే కాకుండా డివిజన్లోని ప్రజలకు మహా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అన్నదాత శ్రీకాంత్ రెడ్డి, మధు గౌడ్, నాయకం భాస్కర్ పటేల్, అసోసియేటెడ్ మెంబర్స్ నవీన్, సాయి, రాఘవేంద్ర ,వినోద్, అరుణ్, ప్రణయ్, కాలనీ ప్రజలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# లడ్డు వేలం పాటలో దక్కించుకున్న దేవునిపల్లి బ్రదర్స్..

- జై బోలో గణేష్ మహారాజ్ కి..
- విరాపూర్ గ్రామంలో నిమర్జన కార్యక్రమం..



చౌడాపూర్ మండల ప్రతినిధి ఆగస్టు 31(నగర నిజం):చౌడాపూర్ మండల పరిధిలోని వీరాపూర్ గ్రామంలో భగత్ సింగ్ యూత్ ఆధ్వర్యంలో ప్రతిష్టించిన గణనాధుని నిమర్జనం సందర్భంగా పెద్ద లడ్డు అత్యధికంగా ధర పలికిన దేవునిపల్లి బ్రదర్స్ 41,500/- రూపాయలకు దక్కించుకోవడం జరిగింది.లడ్డు వేలం పాటలో సంపత్ రెడ్డి,మధుసూదన్ రెడ్డి,వర్ధన్ రెడ్డి,అంజి,రవి,శివాజీ,గిరి,శ్రీను,భీమయ్య,సత్యం,సి సత్యం,ఆలుగడ్డ రాజు,మల్లేష్,హనుమంతు,గాలి దత్తయ్య,గ్రామస్తులు,తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా పూడూరు ముదిరాజ్ సంఘం గణనాథుని నిమజ్జన మహోత్సవం




మేడ్చల్ ఆగస్టు 31 ( నగర నిజం)మేడ్చల్ మున్సిపాలిటీ పరిధి పూడూరు గ్రామంలో ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణనాథుని నిమజ్జన మహోత్సవాన్ని ఆదివారం రోజు నిర్వహించారు.ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించి. గ్రామస్తులందరూ సుఖ సంతోషాలతో సుభిక్షంగా ఉండాలని ,రైతుల పాడిపంటలు సమృద్ధిగా పండి అధిక దిగుబడులు రావాలని ఆ లంబోదరుడిని వేడుకున్నట్లు పూడూరు ముదిరాజు సంఘం సభ్యులు తెలిపారు.గత ఐదు సంవత్సరాలుగా యూత్ కమిటీ ఆధ్వర్యంలో గణనాథుడి ప్రతిమను సంఘంలో ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. లంబోదరుడి లడ్డు వేలం పాట నిర్వహించగా దత్తు ప్రింటింగ్ ప్రెస్ ప్రోపరేటర్. నీరుడి మహేందర్ కైవసం చేసుకున్నారు.విఘ్నేశ్వరుడిని మెదక్ జిల్లా లోని ఏడుపాయల వనదుర్గ భవాని మాత ఆలయ ప్రాంగణ ంలోని మంజీరా నదిలో నిమజ్జనం చేశారు.కార్యక్రమంలో యూత్ కమిటీ అధ్యక్షులు మార్కంటీ నాగరాజు,ఉపాధ్యక్షులు జీ.పరమేష్,నీరుడి శ్రీరామ్,గౌతమ్, సభ్యులు మర్రిచెట్టు ప్రసాద్,కొండ శ్రీనివాస్,మేకల కృష్ణ,తిరుమణి రమేష్,వెంకట్ లచ్చు నర్సింహ,రవి అర్జున్,నరేందర్ తదితరులు పాల్గొన్నారు.



# వివేకానంద కాలనీలో దర్జాగా అక్రమ నిర్మాణాలు





- అనుమతులు లేకుండానే ఆకాశ హర్మ్యాలు

**రాజేంద్రనగర్, ఆగస్టు 31 (నగరనిజం ప్రతినిధి):** రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని వివేకానంద కాలనీ, వెల్లంకి నగర్ కాలనీల్లో అక్రమ నిర్మాణాలు జోరందుకున్నాయి. జీవో 111 నిబంధనలకు తూట్లు పొడుస్తూ ఎవరికి వారే యమునా తీరే అన్న చందంగా అనుమతులు లేకుండానే జోరుగా అక్రమ నిర్మాణాలు సాగిస్తున్నారు. జంట జలాశయాలైన హిమాయత్ సాగర్, ఉస్మాన్ సాగర్ జలాశయాల పరిరక్షణ కోసం శంషాబాద్ సహా మండలం లోని గ్రామాలన్నింటిని జీవో ట్రిబుల్ వన్ పరిధిలోకి చేర్చారు. జీవో ట్రిబుల్ వన్ నిబంధన కారణంగా శంషాబాద్ పరిధిలో ఎక్కడ కూడా ఎలాంటి నిర్మాణాలకు అనుమతులు లేవు. అయితే అనుమతులు లేకుండా జి ప్లస్ టు భవన నిర్మాణాలు సాగించడం మాట దేవుడెరుగు ఆకాశమే హద్దు అన్నట్లుగా అక్రమ నిర్మాణాలు సాగుతున్నాయి. మున్సిపల్ అధికారులు చూసీ చూడనట్లుగా వ్యవహరిస్తుండడంతో శంషాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని వివేకానంద కాలనీ, వెల్లంకి నగర్ కాలనీల్లో అక్రమ నిర్మాణాలు జోరందుకున్నాయి. మున్సిపల్ నుండి ఎలాంటి అనుమతులు పొందకుండానే నాలుగు, ఆరు అంతస్తుల భవనాలు నిర్మిస్తున్నారు. నిబంధనలకు విరుద్ధంగా బహుళ అంతస్తు భవనాలు నిర్మిస్తుండడం పట్ల సర్వత్రా ఆందోళన వ్యక్తమవుతోంది. చాలా మటుకు కాలనీలోని చాలామంది జి ప్లస్ టు భవనాలు నిర్మించుకోగా కొందరు అక్రమార్కులు బరితెగిస్తున్నారు. నిబంధనలు....గీబంధనలు జాంతానై అంటూ ఇష్టారాజ్యంగా బహుళ అంతస్తు భవనాలు నిర్మిస్తున్నారు. ఈ నేపథ్యంలో వివేకానంద నగర్ కాలనీ, వెల్లంకి నగర్ కాలనీల్లో నిబంధనలకు విరుద్ధంగా ఆకాశమే హద్దు అన్నట్లుగా బహుళ అంతస్తు భవనాలు నిర్మిస్తున్న అక్రమార్కులపై చర్యలు తీసుకోవాలని స్థానికులు అధికారులను కోరుతున్నారు.

## సమాధుల స్థల సాధనకై శాంతియుత మహా ర్యాలీ






**ఖమ్మం: ఆగస్టు 30, ( నగర నిజం బ్యూరో ):** ఖమ్మం పట్టణంలో సి.యస్.ఐ.ఏడు సంఘాలకు కలిపి ఉన్న పాత సమాధుల తోట స్థలం పూర్తిగా నిండిపోయి ఒకే సమాధిలో 2 , 3 కలిపి సమాధి చేయాల్సిన పరిస్థితి ఏర్పడిందని , ఈ నేపథ్యంలో ది.రైట్ రెవ.వాడపల్లి ప్రసాదరావు తండ్రి ఆధ్వర్యంలో సుమారు 5 ఎకరముల భూమిని కొత్తగుడెం అల్లీపురం గ్రామ పరిధిలో కొనుగోలు చేయడం జరిగింది . అయితే కొన్ని అనివార్య కారణాల వలన చుట్టూ ప్రహరీ గోడ నిర్మించలేకపోయారని అన్నారు . ప్రస్తుత బిషప్ గారైన ది.రైట్ రెవ. డా? కె. పద్మారావు తండ్రి నాలుగు సంవత్సర ముల క్రితం శంఖుస్థాపన శిలాఫలకాన్ని ఆవిష్కరించారు . కొంతమంది దుర్మార్గులు ఆ శిలాఫలకాన్ని ఎత్తుకు పోయారు . ఇప్పుడు ఉన్న పరిస్థితులల్లో కొంతమంది భూకబ్జాదారులు తప్పుడు పత్రాలు సృష్టించి ఆ భూమిని ప్లాట్లు చేసి విక్రయిస్తూ , గుడిసెలు కట్టుకుని అక్రమ నివాసం ఉంటూ , అక్రమ కరెంటు ఏర్పరుచుకున్నారు . ఈ పరిస్థితిని గమనించి మన సంఘ పెద్దలు బిషప్ తండ్రి ని , జిల్లా కలెక్టర్ ని , గౌరవ మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వర రావు లను కలిసి సమస్యను తెలియజేయగా వారు సానుకూలంగా స్పందించి ఆ స్థలాన్ని తిరిగి పొందేలా సహాయం చేస్తామని హామీ ఇచ్చారు . "ఒక్క గజం భూమిని కూడా వదిలేదు లేదని" మన బిషప్ మంచి స్ఫూర్తితో ప్రత్యేక కమిటి ఏర్పాటుచేసి మా స్థలని మాకు ఇప్పించాలని కోరుతూ చర్చి కంపౌండ్ సి.యస్.ఐ.సెయింట్ మేరీస్ చర్చ్ నుండి జెడ్ పి సెంటర్ వరకు శాంతియుతంగా మహా ర్యాలీని నిర్వహించారు . ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ పల్లా రోజిలిన్ మాజీ కౌన్సిలర్ దొడ్డ అశోక్ విజయ్ పాల్ జోసెఫ్ రామారావు పాస్ట్రేట్ చైర్మన్ రెవరెండ్ వి.విశ్వం ఖమ్మం గ్రూప్ చైర్మన్ ఏ రమేష్ కందుల దేవిడ్ విడిఐ జయరాజ్ శేఖర్ బాబు రామారావు సంజీవరావు పిల్లి దాస్ , కనకరాజు అనాలి బుడిగె పాల్ ఆర్ వి జార్జ్ రెవ.చిత్రాజ్ ,రెవ.శ్రీనివాస్ పాల్ రెవ.ఏసుబాబు మరియు సెక్రటరీ ట్రెజరర్ కమిటీ సభ్యులు క్రైస్తవ విశ్వాసులు తదితరులు పాల్గొన్నారు.

## తపోవన్ హైస్కూల్ లో ఘనంగా గణేష్ నిమజ్జనం వేడుకలు





**ఆగస్టు 31,(నగరనిజం ప్రతినిధి)** మహబూబ్ నగర్ జిల్లా దేవరకద్ర మండలంలో తపోవన్ పాఠశాలలో ప్రతిష్టించిన మట్టి గణపయ్యకు 5 రోజులు ఘనంగా పూజలు నిర్వహించి ఆదివారం సాయంత్రం నిమజ్జనం నిర్వహించడం జరిగింది.వినాయకుడి చేతిలో ఉంచిన లడ్డును పాఠశాలలో నాన్ టీచింగ్ స్టాఫ్ గా పని చేసే మచేందర్ రెడ్డి 7116 రూపాయలకు కు,గణపతి పాదాల వద్ద ఉంచిన లడ్డు మరియు ఫలహారములను 7వ,8వ,9వ,10వ తరగతి విద్యార్థులందరూ కలిసి 12116 రూపాయలకు దక్కించుకోవడం రూపాయలకు దక్కించుకోవడం జరిగింది.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ వర్కుటి నిరంజన్ రెడ్డి,పాఠశాల ఉపాధ్యాయులు చంద్రయ్య, నర్సింహులు,రవి,శ్రీనివాసులు, ఇక్బాల్ పాష,తిరుపతయ్య, కురుమూర్తి,నాగరాజు,అనురాధ, ఉమ,సబీహా, పావని,అనిత, భవాని,స్వప్న,శిరీష,కరిష్మా, మౌనిక,లత,గౌతమి పాల్గొన్నారు.

## బీసీలకు 42% రిజర్వేషన్లు చారిత్రాత్మకం

### కూసుమంచి మాజీ ఎంపీపీ జూకూరి గోపాల్ రావు

- **తెలంగాణరాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి మంత్రివర్గానికి మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కి ధన్యవాదాలు**
- **బిసి 42% రిజర్వేషన్ చారిత్రాత్మక నిర్ణయం.**



**ఖమ్మం: ఆగస్టు 30, ( నగర నిజం బ్యూరో ):**పంచాయతీల్లో రిజర్వేషన్లలో గత ప్రభుత్వం విధించిన పరిమితిని ఎత్తివేయాలని రాష్ట్ర క్యాబినెట్ నిర్ణయించింది. ఇందుకోసం పంచాయతీరాజ్ చట్టంలోని సెక్షన్ 285 (ఏ )కు సవరణ బిల్లు మున్సిపల్ చట్ట సవరణ బిల్లులు. కూడా కాంగ్రెస్ ప్రభుత్వం నేతృత్వంలో ఆమోదం పొందాయి. దీని ద్వారా రిజర్వేషన్లలో స్థానిక సంస్థ ల్లో బీసీలకు 42% రిజర్వేషన్లు ఇస్తూ జీవో తీసుకురావాలని మంత్రి వర్గం నిర్ణయం తీసుకుంది. ఈ నిర్ణయం పట్ల బిసిలందరు హర్షం వ్యక్తం చేస్తున్నారు, కాంగ్రెస్ పార్టీ మాత్రమే బీసీలకు. బడుగు బలహీన వర్గాల వారికి అండగా ఉంటుందని మరోసారి రుజువైందన్నారు.కాంగ్రెస్ పార్టీ కి రాష్ట్ర ప్రజలంతా పాలేరు నియోజకవర్గ ప్రజలుఅండగా ఉండాలని అన్నారు.

## మాజీ క్రికెటర్ అజారుద్దీన్‌కు మంత్రి పదవి?

మొదటి పేజీ తరువాయి

ఎన్నికల్లో మద్దతు పలికిన తమను కాంగ్రెస్ విస్మరించిందని పలు ముస్లిం సంఘాలు అసంతృప్తి వ్యక్తం చేశాయి. ఈ నేపథ్యంలో, అజారుద్దీన్‌ను ఎమ్మెల్సీ చేసి, మంత్రి పదవి ఇవ్వడం ద్వారా ఈ లోటును భర్తీ చేయాలని కాంగ్రెస్ అధిష్ఠానం వ్యూహాత్మకంగా అడుగు వేసినట్లు స్పష్టమవుతోంది. 2023 అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ ముగ్గురు ముస్లిం అభ్యర్థులను నిలబెట్టగా, ఎవరూ గెలవలేదు. అజారుద్దీన్ సైతం జూబ్లీహిల్స్‌లో బీఆర్ఎస్ అభ్యర్థి మాగంటి గోపినాథ్ చేతిలో 16,337 ఓట్ల తేడాతో ఓటమి పాలయ్యారు.

### అనూహ్యంగా దక్కిన అవకాశం

వాస్తవానికి ఈ ఎమ్మెల్సీ స్థానాల భర్తీ వెనుక పెద్ద న్యాయపోరాటమే నడిచింది. గత బీఆర్ఎస్ ప్రభుత్వం దాసోజు శ్రావణ్, కుర్ర సత్యనారాయణలను ఎమ్మెల్సీలుగా నామినేట్ చేయగా, అప్పటి గవర్నర్ తమిళిసై సౌందరరాజన్ తిరస్కరించారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక ప్రొఫెసర్ కోదండరాం, 'సియాసత్' పత్రిక సంపాదకుడు అమీర్ అలీ ఖాన్‌లను నామినేట్ చేసింది. అయితే, వీరి నియామకాన్ని సవాలు చేస్తూ బీఆర్ఎస్ నేతలు సుప్రీంకోర్టును ఆశ్రయించారు.

## ఖమ్మం జిల్లా జె సి బి ల సంఘం నూతన కార్యవర్గ జిల్లా అధ్యక్షుడిగా భూక్య అశోక్ నియామకం





**ఖమ్మం: ఆగస్టు 30, ( నగర నిజం బ్యూరో ):** , ఖమ్మం జిల్లా జెసిబిల సంఘం నూతన కార్యవర్గాన్ని ఆదివారం జి ఆర్ ఆర్ కన్వెన్షన్ నందు ఎన్నుకున్నారు ఖమ్మం జిల్లా జెసిబి సంఘం అధ్యక్షులుగా గోపాలపురానికి చెందిన భూక్య అశోక్ ఎన్నుకున్నారు మరియు కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు, కార్యదర్శిగా చల్లా శ్రీనివాస్, ఉపాధ్యక్షుడిగా పల్లె శ్రీనివాస్, జాయింట్ కార్యదర్శిగా వెంపటి స్వామి, కోశాధికారిగా నాగన్న వంశీని ఎన్నుకున్నారు ఈ సందర్భంగా నూతన కార్యవర్గాన్ని ఘనంగా సన్మానించారు ఈ సందర్భంగా అధ్యక్షుడు మాట్లాడుతూ జెసిబి యాజమాన్య ఉన్నటువంటి సమస్యలను ప్రతి ఒక్కరూ కలిసి పరిష్కరించుకుందామని, ఒక గంటకు 1500 రూపాయలు రెండు గంటలకు పైన ఎంత సమయం జెసిబి పనిచేసిన 1300 రూపాయలు తీసుకోవాలని నిర్ణయించినారు, జెసిబి ఓనర్ల సమస్యలను పరిష్కరించడానికి ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటారని తెలియజేశారు, ఈ కార్యక్రమంలో మలీదు లక్ష్మీనారాయణ, తిరుపతిరావు, వెంకట్రావు యాదయ్య వెంకటి మధు రాజా ప్రసాదు తదితరులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేశారు.



## హైదరాబాద్ విమోచన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహిస్తాం

- **బండి సంజయ్**

సెప్టెంబర్ 17న హైదరాబాద్ విమోచన దినోత్సవాన్ని ఈసారి అత్యంత ఘనంగా నిర్వహించనున్నట్లు కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ స్పష్టం చేశారు. ప్రధాని నరేంద్ర మోదీ తన 'మన్ కీ బాత్' కార్యక్రమంలో చారిత్రక 'ఆపరేషన్ పోలో'ను గుర్తుచేసుకోవడంపై ఆయన హర్షం వ్యక్తం చేశారు. నిజాం నిరంకుశ పాలనలో మగ్గిపోయిన హైదరాబాద్ సంస్థానాన్ని ఉక్కు మనిషి సర్దార్ వల్లభ్‌భాయ్ పటేల్ అతి తక్కువ సమయంలోనే 'ఆపరేషన్ పోలో' ద్వారా భారతదేశంలో విలీనం చేశారని సంజయ్ గుర్తుచేశారు.ఆదివారం ప్రధాని మోదీ 'మన్ కీ బాత్' ప్రసంగం అనంతరం కేంద్ర మంత్రి జి. కిషన్ రెడ్డి, కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ 'ఎక్స్' ద్వారా స్పందించారు. "సెప్టెంబర్‌లో వచ్చే హైదరాబాద్ విమోచన దినోత్సవాన్ని ఘనంగా జరుపుకుంటాం. ఆపరేషన్ పోలోలో పాలుపంచుకున్న వీరులందరినీ స్మరించుకుందాం" అని బండి సంజయ్ తన పోస్ట్‌లో పేర్కొన్నారు. అంతకుముందు, తన నెలవారీ రేడియో కార్యక్రమం 'మన్ కీ బాత్'లో ప్రధాని మోదీ మాట్లాడుతూ.. హైదరాబాద్ ప్రజల స్వేచ్ఛ కోసం సర్దార్ పటేల్ నేతృత్వంలో జరిగిన ఆపరేషన్ పోలోను, సాయుధ బలగాల ధైర్యసాహసాలను కొనియాడారు.

## ఎస్టీ జాబితా నుండి లంబాడీలను తొలగించాలని అనుకోవడం అవివేకం

- **సేవాలాల్ సేన జాతీయ కమిటీ వర్కింగ్ ప్రెసిడెంట్ బానోత్ కిషన్ నాయక్**

**ఖమ్మం: ఆగస్టు 30, ( నగర నిజం బ్యూరో ):** ఖమ్మం బంజారా భవనంలో సేవాలాల్ సేన జాతీయ కమిటీ వర్కింగ్ ప్రెసిడెంట్ బానోత్ కిషన్ నాయక్ , టీఎస్ టి.టి.ఎఫ్ ( టీఎస్ టి టి ఎఫ్ )రాష్ట్ర అధ్యక్షులు బానోత్ వీరు నాయక్ ల ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో ఇటీవల ఎస్టీ జాబితా నుండి లంబాడీలను తొలగించాలనే అంశంపై సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేసిందని దీనిని గిరిజన సంఘాల జేఏసీ పూర్తిగా ఖండిస్తుందన్నారు . రాష్ట్రంలో గిరిజన లంబాడి బిడ్డలు ఆదివాసి బిడ్డలు కలిసి సంతోషంగా జీవిస్తున్న క్రమంలో రాజకీయ లబ్ధి కోసం రెండు వర్గాల మధ్య చిచ్చు పెట్టి రాష్ట్రంలో అశాంతిని కలిగే విధంగా చేసే ప్రయత్నం మానుకోవాలని హెచ్చరించారు . ఎవరైతే ప్రజా ప్రతినిధిగా ఉంటూ పిటిషన్ దాఖలు చేసిన వారికి మేము లంబాడి బిడ్డలుగా సూచిస్తున్నాము . ఎస్టీ జాబితాలో లంబాడీలు 1976లో రాజ్యాంగబద్ధంగా పొందుపరిచి రిజర్వేషన్లు అనుభవిస్తున్నారు . ఇటువంటి తరుణంలో రెండు వర్గాల మధ్య విభేదాలు సృష్టించొద్దని షెడ్యూల్ తెగల జాతులు అందరూ కలిసి ఐక్యంగా ఉండాలని విభేదాలు సృష్టించే వార్తలు నమ్మొద్దని అన్నారు . తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం బాధ్యత తీసుకొని పరిస్థితిని చక్కబట్టే ప్రయత్నం చేయాలని కోరుకుంటున్నాము అన్నారు . ఈ కార్యక్రమంలో టీఎస్ టి.టి.ఎఫ్ మహబూబాద్ జిల్లా అధ్యక్షులు భద్రు నాయక్ , ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి పాపాలాల్ , ఏఐబిఎస్ఎస్ రాష్ట్ర నాయకులు రామ్మూర్తి నాయక్ భీముడు చంద్రం రంజిత్ టీజీబీఈఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు శోభన్ నాయక్ అడ్వకేట్ హరి గిరిజనసంగం భూక్యా కృష్ణ బోడ రమేష్ జిల్లా అధ్యక్షులు మంగీలాల్ జాదవ్ గిరిజన మోర్చా నాయకులు రవీందర్ సేవాలాల్ సేన నాయకురాలు తారాబాయి శంకర్ శ్యాం నాయక్ టీఎస్ టి.టి.ఎఫ్ జిల్లా నాయకులు సీతారాం మండల నాయకులు వీరు నాగేశ్వరరావు దేవా సింగ్ బాలాజీ బంజారా ఎంప్లాయిస్ అధ్యక్షులు శోభన్ నాయక్ తదితరులు పాల్గొన్నారు .




## గణేష్ నవరాత్రి ఉత్సవాలలో స్థానిక నాయకులతో కలిసి ప్రత్యేక పూజలు చేసి అన్నదాన కార్యక్రమం లో పాల్గొన్న బండి రమేష్



**కూకట్పల్లి ఆగస్టు 31,(నగర నిజం ప్రతినిధి) :** కూకట్పల్లి నియోజకవర్గం పలు డివిజన్ లో గణేష్ మండపాలను సందర్శించిన కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఇంచార్జ్ బండి రమేష్, ఆదివారం నియోజకవర్గ పరిధిలోని పలు గణేష్ మండపాలను సందర్శించారు.కెపిహెచ్బి కాలనీ, మూసాపేట, అల్లాపూర్ తదితర ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన వినాయక మండపాలను స్థానిక నాయకులతో కలిసి రమేష్ సందర్శించుకున్నారు.ప్రత్యేక పూజలు నిర్వహించారు.నిర్వాహకులు పలుచోట్ల భక్తులకు అన్నదానం కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. భక్తులందరూ ఆయురా రోగ్య అష్టైశ్వర్యాలతో సుఖసంతోషాలతో వర్ధిల్లాలని రమేష్ ఈ సందర్భంగా ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

Edited & printed and owner,publisher Yela purushotham,(Regd): H-No 11-21-890,Ntr Nagar,L.B nagar saroor nagar mandal,Rangareddy-Dist,500074, printed Y.p.s publication H-No 11-21-890,Ntr Nagar,L.B nagar, saroor nagar mandal,Rangareddy-Dist,TELANGANA-500074, Editor Yela purushotham.(H.O) : plot no:31,H-No 1-13,kuntloor road,Near hayathanagar,abdullapur mettu mandal,rangareddy dist,TELANGANA-501505,
RNI NO: APTEL/2013/54450.(PRGI) .PH NO:8247467562 Email; nagaranijam@gmail.com.Whatsapp no : 8247467562,WEBSITE: WWW.NAGARANIJAM.COM.TELANGANA STATE

www.nagaranijam.com
RNI NO : APTEL/2013/54450

నగరనిజం
తెలుగు దినపత్రికలో పనిచేయుటకు విలేకరులు కావలెను ఆసక్తి ఉన్నవారు ఈ క్రింది నెంబర్ ఫోన్‌కి చేయగలరు : ☎8247467562
Email Id : nagaranijam@gmail.com
Website : www.nagaranijam.com

# నగరనిజం

www.nagaranijam.com
అక్షరనిజం నగరనిజం
తెలుగు దిన పత్రిక

NN NEWS నగరనిజం

సంపుటి : 13 | సంచిక : 161 | రంగారెడ్డి | సంపాదకులు : ఏలె. పురుషోత్తం | 1 సోమవారం,సెప్టెంబర్,2025 | పేజీలు : 4+ | ₹ 3

Volume : 13 | Issue : 161 | Rangareddy | Editor : Yela.Purushotham | 1 Monday,September,2025 | Pages : 4 + | Price : 3/-

Published From Rangareddy,Circulated by Hyderabad, Nalgonda, Khammam, Karimnagar, Warangal, Mahaboobnagar, Medak, Nizamabad, Adilabad

## ఘనంగా విఘ్నేశ్వరుడి నవరాత్రుల సందర్భంగా పాపిరెడ్డి నగర్ లో ప్రత్యేక పూజలు

- ఏకదంతా యూత్ అసోసియేషన్ కమిటీ ఏర్పాటు చేసిన గణేష్ నవరాత్రి ఉత్సవాలలో పాల్గొన్న
- బిఆర్ టియు రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవి



కూకట్పల్లి ఆగస్టు 31,(నగర నిజం ప్రతినిధి) :శేర్లింగంపల్లి నియోజకవర్గం పాపిరెడ్డి నగర్ లో ఏకదంతా యూత్ అసోసియేషన్" కమిటీ ఏర్పాటు చేసిన నవరాత్రి ఉత్సవాల్లో వినాయకుని పూజ కార్యక్రమంలో కమిటీ ఆహ్వానం మేరకు ముఖ్య అతిథులుగా బి ఆర్ టి యు రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవి పాల్గొని స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి" స్వామివారి ఆశీస్సులతో ప్రజలు ఆరోగ్యంగా, సుభిక్షంగా ఉండాలని ఆకాక్షించి, భగవంతుని వేడుకోవడం జరిగింది. కార్యక్రమానికి పాల్గొన్న బిఆర్ టియు రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవి.అనిల్, సుదర్శన్, జగన్, కిరణ్, పాపిరెడ్డి నగర్ ఏకదంతా యూత్ అసోసియేషన్ కమిటీ సభ్యులు కాలనీవాసులు, తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## సమాజానికి సేవ చేయాలనే లక్ష్యంతో నూతన కార్యవర్గం ఎన్నిక

- వివేకానంద నగర్ సంక్షేమ సంఘం అధ్యక్షులు గా కె. చంద్రారెడ్డి, ఉపాధ్యక్షులుగా ఎం సత్యనారాయణ,
- కార్యదర్శిగా ఎన్ వి సూర్య ప్రకాష్ రావు, కోశాధికారిగా వై వెంకటేశ్వర రెడ్డి ఎన్నిక.



కూకట్ పల్లి: ఆగస్టు 31,(నగర నిజం ప్రతినిధి) :సమాజానికి సేవ చేయాలనే లక్ష్యంతోనే ఎన్నికల్లో గెలిచామని వివేకానంద నగర్ సంక్షేమ సంఘం అధ్యక్షులు కే, చంద్ర రెడ్డి అన్నారు. ఆదివారం కూకట్పల్లి మున్సిపల్ వివేకానంద నగర్ సంక్షేమ సంఘం కార్యాలయంలో జరిగిన సంక్షేమ సంఘం ఎన్నికల్లో అధ్యక్షులుగా కె .చంద్ర రెడ్డి ఎన్నికయ్యారు. నూతన కార్యవర్గం ఉపాధ్యక్షులుగా ఎం సత్యనారాయణ, కార్యదర్శులు ఎన్ వి సూర్యప్రకాష్ రావు, కోశాధికారిగా వై వెంకటేశ్వర రెడ్డి, డైరెక్టర్లుగా రవికుమార్, కె ఎస్ ఎన్ రావు, కమలాకర్ రెడ్డి, రాజేష్, శంకర్రావు, నారాయణ పటేల్, ఎన్నికైనట్లు రామచంద్రారెడ్డి తెలిపారు.

## వి రూట్ డెంటల్ దంత వైద్యశాలను ప్రారంభించిన కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్



కూకట్పల్లి ఆగస్టు 31,(నగర నిజం ప్రతినిధి) :శేరిలింగంపల్లి నియోజకవర్గం భాగ్యనగర్ కాలనీ లో నూతనంగా ఏర్పాటు చేసిన వి-రూట్ డెంటల్ క్లినిక్ ను ఆల్విన్ కాలనీ డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్, ముఖ్య అతిథిగా హాజరై రిబన్ కట్ చేసి ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ, హాస్పిటల్ యాజమాన్యానికి శుభాకాంక్షలు తెలుపుతూ మీరు ఏర్పాటు చేసుకున్న దంత వైద్యశాల ద్వారా పేషెంట్లకు మంచి వైద్యం అందించాలని అన్నారు. దంత వైద్యశాల డాక్టర్ స్రవంతి కి శుభాకాంక్షలు తెలిపి, దినదినాభివృద్ధి చెందుతూ మంచి డాక్టర్ గా పేరుప్రఖ్యాతలు సంపాదించుకోవాలని ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో సమ్మారెడ్డి, కృష్ణారావు, కట్టా శ్రీనివాస్, మోహన్ రావు, పరమేష్, భాస్కర్ రెడ్డి, దస్తగిరి, రమేష్, దినేష్ రెడ్డి, హాస్పటల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కొత్తూరు మున్సిపల్ శ్రీరామ్ నగర్ కాలనీ వినాయక నవరాత్రుల సందర్భంగా భక్తి కార్యక్రమాలు, అన్నదానం. పాల్గొన్న మున్సిపల్ చైర్ పర్సన్ లావణ్య దేవేందర్ యాదవ్, కౌన్సిలర్ మాదారం నరసింహ గౌడ్



షాద్నగర్ ప్రతినిధి ఆగస్టు 31 నగర నిజం కొత్తూరు మున్సిపాలిటీ కేంద్రంలోని నాలుగో వార్డ్ శ్రీరామ్ నగర్ కాలనీ ఐదో వార్డ్ కౌన్సిలర్ అనిత శ్రీనివాస్ గౌడ్ ఎల్ రాజయ్య గౌడ్, ఎం శ్రీను, పెప్సీ కృష్ణ, జగన్మోహన్ రెడ్డి, ఆధ్వర్యంలో వినాయక నవరాత్రుల సందర్భంగా విఘ్నేశ్వరునికి పూజలు నిర్వహించి అన్నదాన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో కొత్తూరు మున్సిపల్ చైర్ పర్సన్ లావణ్య దేవేందర్ యాదవ్, కౌన్సిలర్ మాదారం నరసింహ గౌడ్, కౌన్సిలర్ సోమ్లా నాయక్, మాజీ ఎంపిటిసి మాదారం కృష్ణ గౌడ్, సౌత్ ఇండియన్ అసిస్టెంట్ మేనేజర్ సురేష్ బాబు, చాకలి దాన్ని గుట్ట తాండ టిఆర్ఎస్ పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షుడు కిషన్ నాయక్, మాదారం పరంధాములు గౌడ్, రాఘవేందర్, తదితరులు పాల్గొన్నారు.





## కవ్వగూడలో లంబోదరుడికి ప్రత్యేక పూజలు నిర్వహించిన మాజీ సర్పంచ్ రమేష్ యాదవ్

- బజరంగ్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా నవరాత్రి వేడుకలు
- వినాయకుడికి ప్రత్యేక పూజలు నిర్వహించిన మాజీ సర్పంచ్, శంషాబాద్ రూరల్ ఎస్సై వనజ



రాజేంద్రనగర్, ఆగస్టు 31(నగరనిజం ప్రతినిధి):రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలం లోని కవ్వగూడ లో వినాయక నవరాత్రి ఉత్సవాలు అంగరంగ వైభవంగా సాగుతున్నాయి. కవ్వగూడ లోని బజరంగ్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వినాయక నవరాత్రి ఉత్సవాలు ఆదివారం నాటికి ఐదో రోజుకు చేరుకున్నాయి. ఈ నేపథ్యంలో ఆదివారం నాడు నిర్వహించిన వేడుకల్లో స్థానిక మాజీ సర్పంచ్ రమేష్ యాదవ్ తో పాటు శంషాబాద్ రూరల్ ఎస్సై వనజ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ మేరకు ఆదివారం నాడు నిర్వహించిన వేడుకల్లో పాల్గొన్న మాజీ సర్పంచ్ రమేష్ యాదవ్, ఎస్సై వనజ తో పాటు పలువురు పోలీసు సిబ్బంది విగ్నేశ్వరుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం నిర్వహించిన అన్నదానం కార్యక్రమంలో పాల్గొన్న రమేష్ యాదవ్, ఎస్సై వనజ ప్రజలకు అన్నదానం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడిన కవ్వగూడ మాజీ సర్పంచ్ రమేష్ యాదవ్.... విగ్నేశ్వరుడి కృపాకటాక్షాలతో ప్రజలు సంతోషంగా ఉండాలని ఆకాంక్షించారు. ఈ ఏడాది వర్షాలు సమృద్ధిగా కురిసి అన్నదాతలు సంతోషంగా ఉండాలని, పాడి పంటలు సమృద్ధిగా పండాలని స్వామివారిని వేడుకున్నారు.

**భక్తిశ్రద్ధలతో వేడుకలను నిర్వహించుకోవాలి - ఎస్సై వనజ**

ప్రజలంతా భక్తిశ్రద్ధలతో వినాయక నవరాత్రి ఉత్సవాలు నిర్వహించుకోవాలని ఎస్సై వనజ సూచించారు. శాంతి భద్రతలకు విఘాతం కలిగించ కుండా భక్తి భావంతో నడుచుకోవాలని ఆమె గ్రామస్తులకు దిశా నిర్దేశం చేశారు. అదేవిధంగా వినాయక మండపాల వద్ద నిర్వాహకులు బాధ్యతయుతంగా వ్యవహరించాలని ఎస్సై సూచించారు. విగ్రహాల ప్రతిష్టాపన నుండి నిమజ్జనం వరకు ఎలాంటి నిర్వాహకులు బాధ్యతగా వ్యవహరించాలని, శాంతిభద్రతలకు విఘాతం కలిగించకుండా పోలీసులకు సహకరించాలని ఎస్సై వనజ దిశా నిర్దేశం చేశారు.ఈ సందర్భంగా రమేష్ యాదవ్ తో పాటు ఎస్ఐ వనజ తదితర పోలీసు సిబ్బందిని బజరంగ్ యూత్ అసోసియేషన్ నేతలు శాలువా కప్పి ఘనంగా సన్మానించారు.

## తాండూర్‌లో ఘనంగా వినాయక నిమజ్జన శోభాయాత్ర

- వినాయక నిమజ్జన కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే , ప్రభుత్వ చీఫ్ విప్
- శ్రీ భద్రేశ్వర్ చౌక్ లో వినాయకు లకి పూలతో స్వాగతం
- కోకట్ కాగ్నావాగులోవైభవంగా గణేష్ నిమజ్జనంలి









నగర నిజం తాండూర్ ప్రతినిధి ఆగస్టు 31:వికారాబాద్ జిల్లా తాండూర్ హిందూ ఉత్సవ కేంద్ర సమితి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక నిమజ్జన కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరైన తాండూర్ ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి , ప్రభుత్వ చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి.ఈ సందర్భంగా తాండూర్ గంజ్ అసోసియేషన్ వారి విగ్నేశ్వరుడికీ పూజ చేసి నిమజ్జన కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి. అనంతరం శ్రీ భద్రేశ్వర్ చౌక్ లో ర్యాలిగా వచ్చిన గణనాథులకు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి, ప్రభుత్వ చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి పూలు వేస్తూ స్వాగతం పలికారు. అనంతరం ప్రజలు, భక్తులు, నిర్వహకులు సమన్వయం పాటిస్తూ, హిందూ ఉత్సవ సమితి సభ్యులకు, పోలీస్, మున్సిపల్, విద్యుత్ అధికారులకు సహకరిస్తూ శాంతియుత వాతవరణంలో నిమజ్జనం పూర్తి చేయాలని సూచించారు. మరోవైపు భక్తులు గణనాథులను చూసేందుకు పెద్ద ఎత్తున తరలివచ్చారు. ఇక్కడి నుంచి వెళ్లిన వినాయకులను యాలాల మండలం కోకట్ కాగ్నావాగులోవైభవంగా నిమజ్జనం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు డాక్టర్ సంపత్ కుమార్, మార్కెట్ కమిటీ చైర్మన్ బాల్ రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ స్వప్న,తాండూర్ హిందూ ఉత్సవ సమితి రాజుగౌడ్, నర్సిములు, మురళీకృష్ణ గౌడ్, రవీందర్, తదితర నాయకులు, భక్తులు పాల్గొన్నారు.

## మధురానగర్ స్ట్రీట్ నెంబర్ 12లో వైభవంగా వినాయక ఉత్సవాలు



- ఐదో రోజుకు చేరుకున్న వేడుకలు
- భక్తులకు అన్నదానం నిర్వహించిన నిర్వాహకులు



రాజేంద్రనగర్, ఆగస్టు 31(నగరనిజం ప్రతినిధి):రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని మధురానగర్ కాలనీలో వినాయక చవితి ఉత్సవాలు అంబరాన్నంటుతున్నాయి. మధురానగర్ కాలనీ లోని స్ట్రీట్ నెంబర్ 12 లో ప్రతిష్టించిన వినాయకుడి విగ్రహం వద్ద కాలనీవాసులు అత్యంత భక్తి శ్రద్ధలతో స్వామివారికి పూజలు నిర్వహిస్తున్నారు. మధురానగర్ కాలనీలోని స్ట్రీట్ నెంబర్ 12లో ఆదివారం నాటితో వినాయక ఉత్సవాలు ఐదో రోజుకు చేరుకున్నాయి. ఈ నేపథ్యంలో కాలనీలోని ప్రజలంతా స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించి తరించారు. పిల్లా పాపలతో కలిసి కుటుంబ సమేతంగా స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన కాలనీవాసులు.... అనంతరం అన్నదాన ప్రసాదం స్వీకరన, భజన సాంస్కృతిక కార్యక్రమాలతో సేద తీరారు. ఆదివారం నాడు ఐదో రోజు వేడుకలను పురస్కరించుకొని నిర్వాహకులు భక్తులతో పాటు కాలనీవాసులకు అన్నదానం నిర్వహించారు. కాలనీవాసులు పెద్ద ఎత్తున తరలివచ్చి స్వామివారికి పూజలు నిర్వహించడంతో పాటు అన్న ప్రసాదాలు స్వీకరించారు.

# పరికిబండ గ్రామంలో సేవా కార్యక్రమాలతో ముందంజలో ఓబీసీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఠాకూర్ లక్ష్మణ్ సింగ్






మెదక్ బ్యూరో: నగర నిజం: మనోహరాబాద్ : మండల పరిధిలోని పరికిబండ గ్రామానికి చెందిన ఓబీసీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఠాకూర్ లక్ష్మణ్ సింగ్ తమ స్వగ్రామం అభివృద్ధి కోసం విశేషమైన సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. సామాజిక సేవలో ఎల్లప్పుడూ ముందుండే లక్ష్మణ్ సింగ్, ప్రతి ఒక్క వర్గానికి చేరువవుతూ ప్రజల సమస్యలు పరిష్కరించడానికి కృషి చేస్తున్నారు.గ్రామంలో యువత అభివృద్ధికి క్రీడా సామాగ్రి పంపిణీ చేసి వారిని క్రీడారంగంలో ప్రోత్సహిస్తున్నారు. అంతేకాకుండా కులవృత్తుల అభివృద్ధి కోసం కావలసిన పరికరాలు, సామగ్రిని అందజేసి అండగా నిలుస్తున్నారు. గ్రామంలోని ఎల్లమ్మతల్లి, పోచమ్మతల్లి, ఆత్యాయమ్మ దేవాలయాల అభివృద్ధి కోసం ఆర్థిక సహాయం అందించి భక్తులకు సౌకర్యాలు కల్పించారు.అలాగే కుల సంఘాల బలోపేతానికి, ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న కుటుంబాలకు తనవంతు సహకారం అందిస్తున్నారు. ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు స్కాలర్షిప్లు, ఆర్థిక ప్రోత్సాహకాలు అందించి విద్యలో ముందుకు సాగేందుకు తోడ్పడుతున్నారు. వేసవి కాలంలో నీటి ఎద్దడి నివారణకు బోర్ మోటార్లు, మరమ్మతులు చేసి గ్రామ ప్రజలకు ఉపయోగపడేలా చేశారు.ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు అవసరమైన టేబుల్స్, బ్లాక్ బోర్డులు, ఫ్యాన్లు ఏర్పాటు చేసి విద్యా వాతావరణాన్ని మెరుగుపరిచారు. ముదిరాజ్ భవన నిర్మాణానికి ఆర్థిక సహాయం చేసి, వస్తు రూపకంగా తోడ్పాటు అందించారు. అలాగే గ్రామంలోని అంగన్వాడీ కేంద్రానికి ప్రహరీ గోడ, గేటు ఏర్పాటు చేయించారు.గ్రామ ప్రజల సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లి సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా సహాయం అందేలా కృషి చేశారు. ఆసుపత్రిలో చికిత్స అవసరమైన వారికి ఆర్థిక సాయం చేసి, వైద్య సహకారం అందించారు. కాలనీల్లో లైట్లు ఏర్పాటు చేయడం, బోర్ల మరమ్మతులు చేయించడం, బురద నీరు ఉన్న రహదారులను మట్టితో చదును చేయించడం వంటి కార్యక్రమాలు చేపట్టారు.సామాజిక బాధ్యతగా పుట్టిన ఆడపిల్లలకు భవిష్యత్ భద్రత కోసం సుకన్య సమృద్ధి యోజనలో ఖాతాలు తెరవడం ద్వారా ఆర్థిక సహాయం అందించారు. గ్రామ ప్రజలు ఏ సమస్య చెప్పినా, ముందుండి పరిష్కారం చూపే నాయకుడిగా పేరు తెచ్చుకున్నారు.సామాజిక సేవలో ఎప్పుడూ వెనుకడుగు వేయని రాథోడ్ లక్ష్మణ్ సింగ్, గ్రామాభివృద్ధి పట్ల అంకితభావంతో కృషి చేస్తూ పరికిబండ గ్రామ వాసుల గుండెల్లో నిలిచారు. యువత నుండి వృద్ధుల వరకు అందరికీ అండగా నిలుస్తూ, గ్రామాన్ని అభివృద్ధి మార్గంలో నడిపిస్తున్నారు. "ప్రజల కోసం సేవ చేయడం నా ధ్యేయం" అని చెబుతున్న ఠాగూర్ లక్ష్మణ్ సింగ్, భవిష్యత్తులో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపడతానని గ్రామస్థులకు హామీ ఇస్తున్నారు.

**• పరికిబండ గ్రామంలో సేవా కార్యక్రమాలతో రాథోడ్ లక్ష్మణ్ సింగ్**

మనోహరాబాద్ మండలం పరికిబండ గ్రామానికి చెందిన ఓబీసీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఠాకూర్ లక్ష్మణ్ సింగ్ సేవా కార్యక్రమాల్లో ముందంజలో ఉన్నారు. యువతకు క్రీడా సామాగ్రి అందజేయడం, కులవృత్తులకు పరికరాలు అందించడం, దేవాలయాలకు ఆర్థిక సహాయం చేయడం, విద్యార్థులకు స్కాలర్షిప్లు, స్కూల్లో టేబుల్స్%-%ఫ్యాన్లు ఏర్పాటు చేయడం వంటి పలు కార్యక్రమాలు నిర్వహించారు.అలాగే అంగన్వాడీ కేంద్రానికి ప్రహరీ గోడ, లైట్లు%-%బోర్లు మరమ్మతులు, సుకన్య సమృద్ధి యోజనలో ఆడపిల్లలకు ఆర్థిక సహాయం అందజేశారు. ప్రజల సమస్యలను ప్రభుత్వానికి తీసుకెళ్లి సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా సహకారం అందించేలా కృషి చేశారు.కరోన సమయం లో రేషన్ పంపిణీ, శానిటైజర్ దహన సంస్కారాలకు సుమారు 5సంవత్సరాల నుండి సుమారు 30 మందికి ఆర్థిక సాయం.గ్రామాభివృద్ధి, ప్రజల సంక్షేమం కోసం ఎల్లప్పుడూ అండగా నిలుస్తున్న ఠాగూర్ లక్ష్మణ్ సింగ్ సేవా కార్యక్రమాలకు గ్రామస్థులు అభినందనలు తెలిపారు.

# విద్యతోనే సమాజంలో మార్పు

**• ఏకలవ్య గ్రామీణ్ వికాస్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో..**

**• సాందీపని గురుకులం హాస్టల్ భవనము ప్రారంభోత్సవం**











నగరనిజం తాండూర్ ప్రతినిధి ఆగస్టు 31 :విద్యతోనే సమాజంలో మార్పు చేకూరుతుందని కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ పేర్కొన్నారు.వికారాబాద్ జిల్లా తాండూరు మండలం జిన్గుర్తి గ్రామంలో ఏకలవ్య గ్రామీణ్ వికాస్ ఫౌండేషన్ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సందీపని గురుకులం ఆవరణలో హాస్టల్ భవనము ప్రారంభోత్సవ కార్యక్రమంలో కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ , తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు డాక్టర్ సంపత్ కుమార్, కలెక్టర్ ప్రతీక్ జైన్, ఎస్పీ నారాయణ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. మారుమూల ప్రాంతం జిన్గుర్తి గ్రామంలో ఏకలవ్య గ్రామీణ్ వికాస్ ఫౌండేషన్ ద్వారా చేస్తున్న సేవలు ఈ ప్రాంత అభివృద్ధికి ఎంతగానో తోడ్పడు తుందన్నారు. విద్యను వ్యాపారం చేయకూడదనే ఉద్దేశ్యంతో కొనసాగుతున్న ఏకలవ్య ఫౌండేషన్ కు ఎల్లప్పుడూ తమ వంతు సహాకారం ఉంటుందన్నారు.దీర్ఘకాలిక లక్ష్యంతో ఏర్పాటు చేసిన ఈ ఫౌండేషన్ అతి తక్కువ సమయంలోనే భారతదేశంలో ఉన్న అన్ని ప్రాంతాల నుంచి ప్రముఖులను ఫౌండేషన్ ఒకే వేదికపైకి తేచ్చిందని తెలిపారు. భవిష్యత్తులోఈ ప్రాంతం నుంచి దేశానికి నాయకత్వం వహించే ఎంతో మంది నాయకులను, ఐఏఎస్ లను, శాస్త్రవేత్తలను, డాక్టర్న్లు, లాయర్లను, అధికారులను ఎంతో మంది ప్రముఖులు ఈ ప్రాంతం నుంచి దేశానికి ఫౌండేషన్ అందించబోతుందని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కూడ అందరికి విద్యను అందించాలనే లక్ష్యంతో ఇంటిగ్రేటెడ్ రెసిడెన్సియల్స్ పాఠశాల తాండూర్ లో పనులు ప్రారంభించడం జరిగిందని.. యువతకు సాంకేతిక విద్యను అందించాలనే ఉద్దేశ్యంతో తాండూర్ లో ఏటీసీ సెంటర్ ను ప్రారంభించడం జరిగిందన్నారు. తాండూర్-కర్ణాటక సరిహద్దు ప్రాంతంతో పాటు దేశంలో వివిధ ప్రాంతాల ప్రజలు ఈ ప్రాంతంలో జీవనం సాగిస్తున్నారని.. ఈ ప్రాంతంలో కేంద్రియ విద్యాలయం , నవోదయ విద్యాలయం ఏర్పాటుకు కృషి చేయాలని కేంద్ర విద్యాశాఖ మంత్రికి తీసుకెళ్ళడం జరిగిందని వివరించారు.ఈ కార్యక్రమంలో వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రముఖులు, అధికారులు, ఏకలవ్య ఫౌండేషన్ విద్యార్థులు పాల్గొన్నారు.



# ఓ బొజ్జ గణపయ్యా.... నీ బంటు నేనయ్యా - సంకూరు జయప్రకాష్

**• మైలార్ దేవ్ పల్లి డివిజన్ లోని వివిధ ప్రాంతాల్లో వినాయక ఉత్సవాలలో పాల్గొన్న ఇందిరాగాంధీ హౌసింగ్ సొసైటీ**

**• అధ్యక్షుడు సంకూరు జయప్రకాష్**

**• లంబోదరుడికి ప్రత్యేక పూజలు నిర్వహించిన జేపీ**

**• జయప్రకాష్ ను ఘనంగా సన్మానించిన వినాయక ఉత్సవ కమిటీ నేతలు**







రాజేంద్రనగర్, ఆగస్టు 31(నగరనిజం ప్రతినిధి): రాజేంద్రనగర్ నియోజకవర్గం మైలార్ దేవుపల్లి డివిజన్ పరిధి లోని వాడవాడలా వినాయక నవరాత్రి ఉత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. వినాయక ఉత్సవాలతో మైలార్ దేవ్ పల్లి డివిజన్ పరిధిలోని పలు కాలనీలు ఆధ్యాత్మిక శోభను సంతరించుకున్నాయి. మరోవైపు ఇందిరాగాంధీ హౌసింగ్ సొసైటీ కి నూతన అధ్యక్షుడిగా ఎన్నికైన సంకూరు జయప్రకాష్.... వివిధ కాలనీల్లో వినాయక ఉత్సవాలు పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. మైలార్ దేవ్ పల్లి డివిజన్ పరిధిలోని వివిధ ప్రాంతాల్లో వినాయక నవరాత్రి ఉత్సవాలు అంగరంగ వైభవంగా సాగుతున్నాయి. ఆదివారం నాటితో వినాయక ఉత్సవాలు ఐదవ రోజుకు చేరుకున్నాయి. ఈ నేపథ్యంలో ఇందిరాగాంధీ హౌసింగ్ సొసైటీకి ఇటీవల అధ్యక్షుడిగా ఎన్నికైన సంకూరు జయప్రకాష్ వివిధ కాలనీల్లో నిర్వహిస్తున్న నవరాత్రి వేడుకల్లో పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. మైలార్ దేవ్ పల్లి డివిజన్ పరిధి పద్మశాలిపురం లోని జై భవాని గణేష్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వేడుకల్లో జయప్రకాష్ పాల్గొన్నారు. ఈ మేరకు స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి వేద పండితుల చేత ఆశీర్వచనాలు అందుకున్నారు. అదేవిధంగా లక్ష్మీగూడ, కాటేదాన్ ప్రాంతాల్లో వినాయక నవరాత్రి ఉత్సవాల్లో పాల్గొన్న సంకూరు జయప్రకాష్.... విఘ్నేశ్వరుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడిన జయప్రకాష్.... విఘ్నేశ్వరుడి ఆశీస్సులతో రాజేంద్రనగర్ నియోజకవర్గం ప్రజలంతా సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. ప్రజలు భక్తిశ్రద్ధలతో వినాయక ఉత్సవాలను నిర్వహించుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. వినాయక ఉత్సవాలు మొదలైన నాటి నుండి నిమజ్జనం వేడుకల వరకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా బాధ్యతాయుతంగా భక్తిశ్రద్ధలతో వేడుకలు జరుపుకోవాలని జయప్రకాష్ సూచించారు. ఈ సందర్భంగా నిర్వహించిన అన్నదానం కార్యక్రమంలో పాల్గొన్న జయప్రకాష్.... భక్తులకు అన్న ప్రసాదం వడ్డించారు.ఈ సందర్భంగా సంకూరు జయప్రకాష్ తో పాటు పలువురు నేతలను నిర్వాకులు శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు.



# పారిశుద్ధ కార్మికులకు జాకెట్లు పంపిణీ

**• తాండూర్ మున్సిపల్ కమిషనర్ యాదగిరి**



నగరనిజం తాండూర్ ప్రతినిధి ఆగస్టు 31 : తాండూర్ పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచడంలో మున్సిపల్ కార్మికులపై కీలకపాత్ర అని మున్సిపల్ కమిషనర్ యాదగిరి అన్నారు. ఈ సందర్భంగా వికారాబాద్ జిల్లా తాండూరు పట్టణంలోని పాత మున్సిపల్ భవనములో కమిషనర్ యాదగిరి చేతుల మీదుగా మున్సిపల్ కార్మికులకు ముప్పై మందికి జాకెట్లు పంపిణీ చేయడం జరిగింది.ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ జవాన్లు ఎప్పటికప్పుడు ప్రతి వార్డు తిరుగుతూ చెత్తను తొలగించాలని సూచించారు. మున్సిపల్ కార్మికులుగా ప్రజలు గుర్తించేందుకు వారికి జాకెట్లు ఇవ్వడం జరిగిందని, కార్మికులు విధి నిర్వహణగా జాకెట్లు వేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ డీఈ మణిపాల్, ఏ ఈ ఖాజా హుస్సేన్, మేనేజర్ నరేందర్ రెడ్డి, శానిటేషనరీ ఇన్స్పెక్టర్స్ ఊమేష్, వెంకటయ్య, జవాన్లు శ్రీనివాస్, వీరన్న, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# వినాయక మండపాలను సందర్శించి ప్రత్యేక పూజలు చేసి అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్



కూకట్పల్లి ఆగస్టు 31,(నగర నిజం ప్రతినిధి) :ఆల్విన్ కాలనీ డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్, యువనేత దొడ్ల రామకృష్ణ గౌడ్, డివిజన్ పరిధిలోని ఎన్టీఆర్ నగర్ సంత్ రవిదాస్ మందిర్ లో, తులసి నగర్ ఫేస్ 1, ఫేస్ 2, ఫేస్ 3, ఆదిత్య నగర్ ఫేస్ 1, ఫేస్ 2, కాకతీయ కాలనీ, చంద్రమ్మ కాలనీ, ఉజ్జయిని మహంకాళి నగర్, పంచమి కాలనీ, పాపమ్మ బస్తి, పీజేఆర్ నగర్ ఫేస్ 1, ఫేస్ 2, గణేష్ నగర్, మహాత్మాగాంధీ నగర్, ఇంద్ర హిల్స్, అనసూయమ్మ మహంకాళి నగర్, ఆల్విన్ కాలనీ ఫేస్ 1, ఫేస్ 2, ఆస్బెస్టాస్ కాలనీ మొదలగు కాలనీ వాసుల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వినాయక మండపాలను సందర్శించి, గణేష్ పూజా కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది. అనంతరం వినాయక కమిటీ సభ్యులు ఏర్పాటుచేసిన అన్న సమారాధన కార్యక్రమాన్ని కార్పొరేటర్ ప్రారంభించి వారి చేతులమీదుగా భక్తులకు అన్న ప్రసాదాలు వడ్డించడం జరిగింది. ఈ కార్యక్రమంలో నాయకులు, మహిళలు, భక్తులు, వినాయక కమిటీ సభ్యులు, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## సాందీపని గురుకులం ఆవరణలో హాస్టల్ భవనం ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న

- ఆర్బిఓల్ సీఈవో బుయ్యని శ్రీనివాసరెడ్డి



నగర నిజం తాండూర్ ప్రతినిధి ఆగస్టు 31 : వికారాబాద్ జిల్లా తాండూర్ నియోజకవర్గంలోని జినుగుర్తి గ్రామ సమీపంలో సాందీపని గురుకులం ఆవరణలో హాస్టల్ భవనం ప్రారంభోత్సవానికి విచ్చేసిన కేంద్ర విద్యాశాఖ మంత్రివర్యులు ధర్మేంద్ర ప్రధాన్ గారిని ఏకలవ్య ఫౌండేషన్ ఆహ్వానం మేరకు ప్రారంభోత్సవ కార్యక్రమానికి హాజరై వారిని ఏకలవ్య ఫౌండేషన్ వారి తరుపున ఆర్బిఓల్ సీఈవో బుయ్యని శ్రీనివాస్ రెడ్డి సన్మానించడం జరిగింది.

## మానవసేవయే మాధవసేవ
## పేదలకు అండగా విగ్రహం రాజన్ గౌడ్







మెదక్ బ్యూరో: నగర నిజం: పెద్ద శంకరంపేటకు: చెందిన విగ్రహం రాజన్ గౌడ్ తన సేవా కార్యక్రమాలతో సమాజంలో ప్రత్యేక స్థానాన్ని సంపాదించారు. చిన్నతనంలోనే "మనుషుల పట్ల ప్రేమతో జీవించాలి" అనే తత్వాన్ని అలవరచుకున్న ఆయన, ఆ మార్గంలోనే దూసుకెళు న్నారు. ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాలకు అండగా నిలిచి సహాయం అందించడం ద్వారా ఆయన అనేక కుటుంబాలకు వెలుగునిచ్చారు. పేదవారికి "నేనున్నాను" అనే భరోసా కల్పిస్తూ, ఆచరణలో చూపించడం రాజన్ గౌడ్ ప్రత్యేకత. ఎక్కడ కష్టాలు ఎదురైనా, ఎవరికైనా అవసరం ఉన్నా వెంటనే స్పందించి సహాయం చేయడం ఆయన నిత్యకృత్యంలా మారింది. విద్యార్థులకు చదువుల కోసం సహాయాన్ని అందించడం, రోగుల వైద్యం కోసం తోడ్పాటు అందించడం, బడుగు బలహీన వర్గాల అభివృద్ధికి కృషి చేయడం వంటి ఎన్నో సేవా కార్యక్రమాలను ముందుండి నిర్వహిస్తున్నారు. భక్తి మార్గంలో కూడా రాజన్ గౌడ్ అనేకమందికి స్ఫూర్తి. గ్రామంలో దేవాలయ నిర్మాణానికి ఆర్థిక సహాయం చేయడం ద్వారా గ్రామస్థుల హృదయాలను గెలుచుకున్నారు. "మానవసేవయే మాధవసేవ" అనే తత్వాన్ని ఆచరణలో చూపిస్తూ, సాయం అవసరమైన చోట ఎప్పుడూ ఉండటమే ఆయన ధ్యేయం. తన చిన్నతనంలోనే ఉన్నత చదువులపై ఆసక్తితో, బిటెక్‌ను బిట్స్ బిల్లానిలో పూర్తిచేసిన ఆయన, పెద్ద నగరాల్లో మంచి ఉద్యోగ అవకాశాలు దొరికినా, తన స్వగ్రామం పెద్ద శంకరంపేటనే సేవా కేంద్రంగా ఎంచుకున్నారు. చదువుకున్నంత మాత్రమే కాకుండా, నేర్చుకున్నది సమాజానికి ఉపయోగపడాలనే సంకల్పంతో ప్రజా సేవా మార్గంలో ముందుకు సాగుతున్నారు. ఆయన చేస్తున్న నిస్వార్థ సేవలను గుర్తించిన బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర నాయకత్వం, ఆయనకు రాష్ట్ర స్థాయి పదవులను అప్పగించింది. ఈ నమ్మకం ఆయన వ్యక్తిత్వం, కృషి, సేవా భావానికి నిదర్శనం. ప్రజలతో కలిసిమెలిసి ఉంటూ, వారి సమస్యలను తెలుసుకొని పరిష్కార మార్గాలను చూపించే ఆయనకు అన్ని వర్గాల నుంచి ప్రశంసలు కురుస్తున్నాయి. ప్రస్తుతం విగ్రహం రాజన్ గౌడ్, బడుగు బలహీన వర్గాల సమస్యలను పరిష్కరించడమే కాకుండా, యువతకు స్ఫూర్తిగా నిలుస్తున్నారు. "సమాజంలో మార్పు కోసం ఒకరైనా ముందుకు రావాలి" అని చెప్పే ఆయన, తన పనితీరుతో అనేకమందికి ఆదర్శంగా నిలిచారు. పేదల చెమట చుక్కల విలువ తెలిసిన నాయకుడిగా, రాజన్ గౌడ్ చేస్తున్న మానవసేవకు ప్రశంసల జల్లు కురుస్తోంది. నిస్వార్థ సేవ, సమాజపట్ల అంకితభావం, ధార్మిక చింతన కలిసివచ్చి ఆయనను నిజమైన ప్రజానాయకుడిగా నిలబెట్టాయి.

## బంటారం మల్లేష్ గౌడ్ ఆధ్వర్యంలో

- చేగూర్ గ్రామంలో గణనాతూనికి ప్రత్యేక పూజలు పాల్గొన్న ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి, మాజీ ఎంపీపీ ఏం శివ
- శంకర్ గౌడ్, మాజీ సింగిల్ విండో చైర్మన్ మామిళ్ళ విట్టల్, ఎస్సై దేవరాజ్









ద

షాద్నగర్ ప్రతినిధి ఆగస్టు 31 నగర నిజం నందిగామ మండల పరిధిలోని చేగూరు గ్రామంలో హనుమాన్ సాయి యూత్ మండపం బంటారం మల్లేష్ గౌడ్ ఆధ్వర్యంలో ఐదో రోజు సందర్భంగా వినాయక చవితి ఉత్సవాలు అంబరాన్నంటుతున్నాయి. హనుమాన్ సాయి యూత్ వినాయకుడి విగ్రహం వద్ద కాలనీవాసులు అత్యంత భక్తి శ్రద్ధలతో స్వామివారికి పూజలు నిర్వహించిన బంటారం మల్లేష్ గౌడ్ దంపతులతో స్వామివారికి పూజ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి, మాజీ ఎంపీపీ ఎం శివ శంకర్ గౌడ్, చేగురు మాజీ సింగిల్ విండో చైర్మన్ మామిళ్ల విటల్, చేగూరు సింగిల్ విండో చైర్మన్ గొల్లపల్లి అశోక్, మాజీ సర్పంచులు జట్ట కుమార్, బండి నీలమ్మ రాజు, సింగిల్ విండో డైరెక్టర్ జాలగూడెం అనిత సాములైయ్య,కలిసి స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎం శ్రీనివాస్ గౌడ్, బంటారం నరసింహ గౌడ్, బంటారం బాలరాజ్ గౌడ్, పెబ్బే శ్రీశైలం, పెబ్బే రవితేజ, అన్నారం నరసింహ గౌడ్, ఎస్ శేఖర్ గౌడ్, బంటారం శ్రీనివాస్ గౌడ్, మల్లేష్, శ్రీకాంత్ గౌడ్, బండి రమేష్, వడ్ల శ్రీనివాస్ చారి, అన్నారం మహేష్ గౌడ్, కిరణ్ గౌడ్, ఆర్ కార్తీక్ గౌడ్, నరేష్, కొత్తూరు రాజు, సన్నీ గౌడ్, ఆర్ నితిన్, వెంకటస్వామి, గ్రామ యువకులు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.



## కూకట్పల్లి నియోజకవర్గంలో గణేష్ మండపాలను సందర్శించి ప్రత్యేక పూజలు చేసి అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న బండి రమేష్



కూకట్పల్లి ఆగస్టు 31,(నగర నిజం ప్రతినిధి) :వినాయక మండపాల వద్ద రాత్రి సమయాల్లో భక్తుల సందడి కొనసాగుతోంది. నిర్వాహకులు మండపాల వద్ద పెద్ద ఎత్తున సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు .స్థానిక నాయకుల ఆహ్వానం మేరకు సోమవారం రోజు టిపిసిసి ఉపాధ్యక్షులు జహీరాబాద్ పార్లమెంట్ ఇంచార్జ్, టిపిసిసి ఉపాధ్యక్షులు కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్,నియోజకవర్గ పరిధిలోని కెపిహెచ్బి కాలనీ, బాలానగర్, బేగంపేట ,ఫతేనగర్, మూసాపేట, తదితర ప్రాంతాల్లో గణేష్ మండపాల వద్దకు వెళ్లి దర్శనం చేసుకొని. ప్రత్యేక పూజలు నిర్వహించారు. నిర్వాహకులను అభినందించారు. పలు మండపాల వద్ద భక్తులకు అన్న సమారాధన చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## తీగాపూర్ గ్రామంలో వినాయకుడి దగ్గర అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించిన మాజీ ఎంపీపీ పిన్నింటి మధుసూదన్ రెడ్డి





షాద్నగర్ ప్రతినిధి ఆగస్టు 31 నగర నిజం కొత్తూరు మండలం తీగాపూర్ గ్రామంలో ఏర్పాటుచేసిన పలు వినాయక మండపాలను మాజీ ఎంపీపీ పిన్నింటి మధుసూదన్ రెడ్డి హాజరై ప్రత్యేక పూజలు చేసి అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..గణపతి కృపతో ప్రజలంతా సుభిక్షంగా జీవించాలని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు హరినాథ్ రెడ్డి,బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు మెండే కృష్ణయ్య యాదవ్,మాజీ సర్పంచ్ రమాదేవి రమేష్,మాజీ ఉప సర్పంచ్ నరసింహారెడ్డి,గోపాల్ రెడ్డి,శ్రీకాంత్ రెడ్డి, శ్రీశైలం యాదవ్,వేణు రెడ్డి,శివ యాదవ్,శివకుమార్,రమేష్,అరుణ్,రాజు యాదవ్,శేఖర్,కుమార్,బాలు, ప్రభాకర్,యాదగిరి,అనిల్, ప్రశాంత్,శ్రీను యాదవ్, రాఘవేందర్,శ్రావణ్,రాజు,రవి, రమేష్,రఘుపతి,సురేందర్, ప్రవీణ్,మహేష్,మహేందర్, పురుషోత్తం,మల్లేష్ యాదవ్, నరేష్ గౌడ్,తదితరులు పాల్గొన్నారు.

## కిస్తాపూర్‌లోని హల్ది వాగుపై రాక పోకలు పున:ప్రారంభం

- తగ్గిన హాల్దీ వాగు ప్రవాహం
- హ్యామ్ పథకం కింద గుండ్రెడ్డి పల్లి వాగు మీద నాలుగున్నర కోట్ల తో బ్రిడ్జి ప్రతిపాదన



మెదక్ బ్యూరో/నగర నిజం:తూప్రాన్ ఆర్ డి ఓ కిస్తాపూర్‌లోని హల్ది వాగును మరియు గుండ్రెడ్డిపల్లికి వెళ్లే మార్గంలో నీటి ప్రవాహాన్ని ఆదివారం పరిశీలించారు. ఇందులో భాగంగా ఆయన మాట్లాడుతూ కిస్తాపూర్ గ్రామంలో నీటి ప్రవాహం తగ్గిందని, అందువలన కల్వర్టు ద్వారా వాహనాల రాకపోకలకు ఎటువంటి ఇబ్బంది లేదని అన్నారు. కానీ గుండ్రెడ్డిపల్లికి వెళ్లే రోడ్డున కల్వర్ట్ నీటి ప్రవాహం కారణంగా పూర్తిగా దెబ్బతిందని, వాహనాల రాకపోకలు సాధ్యం కాదని మరియు పద్ధతి లో పంచాయతీ ఇంజనీరింగ్ శాఖ ద్వారా 4.5 కోట్ల అంచనాతో కొత్త వంతెన ప్రతిపాదిస్తున్నారని ఈ సందర్భంలో ఆర్ డి ఓ జయ చంద్రా రెడ్డి తెలియజేశారు.

## తొండుపల్లి వద్ద టిప్పర్ లారీ బీభత్సం

- వ్యక్తి తలపై నుండి దూసుకెళ్లిన టిప్పర్
- అక్కడికక్కడే మృతి
- మృతుడు కొత్తూరు లోని కుమ్మరిగూడ కు చెందిన బండారు రాజేష్ గౌడ్ గా గుర్తించిన పోలీసులు





రాజేంద్రనగర్, ఆగస్టు 31(నగరనిజం ప్రతినిధి):రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలం లోని తొండుపల్లి వద్ద ఓ టిప్పర్ లారీ బీభత్సం సృష్టించింది. రాంగ్ రూటులో దూసుకు వచ్చిన టిప్పర్ లారీ ముందుగా వెళుతున్న ద్విచక్ర వాహనాన్ని ఢీ కొట్టి ఈడ్చుకెల్లడం తో అతను అక్కడికక్కడే మృతి చెందాడు. తీవ్ర విషాదాన్ని నింపిన ఈ ఘటన తొండుపల్లి ఫ్లై ఓవర్ పై ఆదివారం రాత్రి చోటుచేసుకుంది. శంషాబాద్ రూరల్ ఇన్స్పెక్టర్ నరేందర్ రెడ్డి కథనం ప్రకారం ఈ ప్రమాదానికి సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. రంగారెడ్డి జిల్లా కొత్తూరు మండలం లోని కుమ్మరిగూడ గ్రామానికి చెందిన మృతుడు బండారు రాజేష్ గౌడ్ (33) ఇటీవల శంషాబాద్ వద్ద ఓ స్నాక్స్ సెంటర్ ఏర్పాటు చేశాడు. ఈ నేపథ్యంలో ప్రతిరోజు మాదిరిగానే ఆదివారం రాత్రి శంషాబాద్ లోని స్నాక్స్ సెంటర్ ను మూసివేసి తన ద్విచక్ర వాహనం టీవీఎస్ జూపిటర్ నంబర్ టీఎస్ 07, ఎఫ్ టి 8216 పై ఇంటికి బయలుదేరాడు. అయితే శంషాబాద్ సమీపం లోని తొండుపల్లి ఫ్లైఓవర్ మీదకు చేరుకోగానే అదుపుతప్పిన వేగంతో దూసుకొచ్చిన టిప్పర్ లారీ (నంబర్ టీఎస్ 07, యూజే 8791) అదుపుతప్పి ద్విచక్ర వాహనాన్ని ఢీ కొట్టి ముందుకు ఈడ్చుకు వెళ్ళింది. ఈ ప్రమాదం టిప్పర్ లారీ తలపై నుండి దూసుకెల్లడంతో రాజేష్ గౌడ్ అక్కడికక్కడే ప్రాణాలు విడిచాడు. ఈ నేపథ్యంలో మృతుడి కుటుంబ సభ్యులు శంషాబాద్ రూరల్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో ఘటనా స్థలాన్ని సందర్శించిన శంషాబాద్ రూరల్ పోలీసులు.... మృతదేహాన్ని స్వాధీనం చేసుకొని పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా ఆసుపత్రికి తరలించారు. మరోవైపు ప్రమాదానికి కారకుడైన టిప్పర్ లారీ డ్రైవర్ సంజయ్ సింగ్ పై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని మృతుడి కుటుంబ సభ్యులు ఫిర్యాదు చేసినట్లు సీఐ నరేందర్ రెడ్డి తెలిపారు. ఈ మేరకు టిప్పర్ డ్రైవర్ ను అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ నరేందర్ రెడ్డి వెల్లడించారు.

# సుల్తాన్ పూర్ గ్రామ సమస్యలు పరిష్కారం అయ్యే దిశగా పోరాడుతాం : శ్రీరాములు అందెల



బడంగ్పేట్ ఆగస్టు 31 (నగర నిజం)మహేశ్వరం నియోజకవర్గం బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ సుల్తాన్ పూర్ గ్రామంలో నెలకొన్నటువంటి సమస్యలను పరిష్కారం చేయాలని ఈరోజు గ్రామస్తులు అందరూ కలిసి బిజెపి నియోజకవర్గ కార్యాలయంలో లిరంగారెడ్డి జిల్లా స్థానిక సంస్థల ఎన్నికల కన్వీనర్, మహేశ్వరం నియోజకవర్గ బిజెపి ఇన్చార్జ్ అందెల శ్రీరాములును కోరారు. ఈ సందర్భంగా గ్రామస్తులు శ్రీరాములు తో మాట్లాడుతూ గ్రామంలో అక్రమంగా నిర్వహిస్తున్న మదర్సా వల్ల అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని వాపోయారు. అదేవిధంగా గ్రేటర్ హైదరాబాద్ కు కూతవేటు దూరంలో ఉన్న సుల్తాన్ పూర్ గ్రామానికి బస్సు సౌకర్యం లేదని మహిళలందరూ కాలినడకన మల్లాపూర్ గ్రామానికి చేరుకుని బస్సు ఎక్కుతున్నామని తెలిపారు. సరైన బస్తీ దవఖానాలు, అంగన్వాడి కేంద్రాలు లేక సతమతం అవుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే ఇట్టి సమస్యలు పరిష్కరించే విధంగా కృషి చేయాలని కోరారు. అనంతరం శ్రీరాములు మాట్లాడుతూ సమస్యలు పరిష్కారం అయ్యే దిశగా ప్రభుత్వంతో పోరాడుతామని గ్రామస్తులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కార్పొరేషన్ బిజెపి అధ్యక్షులు రాళ్ల గూడెం రామకృష్ణారెడ్డి, ప్రధాన కార్యదర్శి రావుల మల్లేష్, బిజెపి సీనియర్ నాయకులు నవారు శ్రీనివాస్ రెడ్డి, పోరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, కళ్లెం లక్ష్మా రెడ్డి, కార్యదర్శులు చైతన్య ప్రవీణ్ గౌడ్, బీజేవైఎం నాయకులు వరికుప్పల కిరణ్ రాజ్, గ్రామస్తులు పాల్గొన్నారు.

# విఘ్నేశ్వరుని ఆశీస్సులు అందరిపై ఉండాలి:

- మాజీ శాసన సభ్యులు కిచెన్నగారి లక్ష్మా రెడ్డిమహేశ్వరం నియోజకవర్గం



ఆర్.కె.పురం డివిజన్ పరిధిలోని వాసవి కాలనీ నివాసుల సంక్షేమ సంఘము అధ్యక్షుడు గౌరీశెట్టి చంద్రశేఖర్ గుప్త ఆధ్వర్యంలో మహా గణపతి 38వ నవరాత్రి మహోత్సవాల లో భాగంగా మూడవ రోజు నిర్వహించిన పూజా కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా విచ్చేసిన మాజీ శాసన సభ్యులు, మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ బాధ్యుడు కిచెన్నగారి లక్ష్మా రెడ్డి, టిపిసిసిప్రతినిధి దేప భాస్కర్ రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు, అనంతరం జరిగిన సాంస్కృతిక కార్యక్రమాలను తిలకించి వారికి బహుమతులను ప్రధానం చేశారు.ఈ కార్యక్రమంలో వాసవి కాలనీ సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి అయిత అంజయ్య, అష్టలక్ష్మీ దేవాలయ అక్షయ ట్రస్ట్ సెక్రటరీ మాద్యం సుధాకర్ గుప్తా, చిలుక ఉపేందర్ రెడ్డి, బంధం దామోదర్ గుప్తా, ఉత్సవ కమిటీ కన్వీనర్ బచ్చు ప్రభాకర్, కో కన్వీనర్ లివెంపటి కృష్ణమోహన్, గౌరిశెట్టి శ్రీనివాస్, అరుణ్ కుమార్, వనమా సుదర్శన్, గ్రంథి రమేష్, మాలే అనిల్, తమన్నా శ్రీధర్, భరద్వాజ్, దండు రాజు, లంగిశెట్టి వినోద్ గుప్తా, గౌరీ శంకర్, సత్యనారాయణ, మాలే శ్రీనివాస్, శుభకర్, కృష్ణ మూర్తి, రామ స్వామి, మేఘమాల, భ్రమరాంబ, గోలి శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.

# విఘ్నేశ్వర యూత్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం



గజ్వేల్ మండలం, ఆగస్టు,31,(నగర నిజం): రిమ్మనగూడ గ్రామంలో విఘ్నేశ్వర యూత్ ఆధ్వర్యంలో వినాయకుని ప్రత్యేక పూజలు నిర్వహించి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గుండారం నవీన్ మాట్లాడుతూ గ్రామంలోని ప్రజలు ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో వినాయకుని ఆశీస్సులు ప్రజలపై ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో గుండారం నవీన్ ,స్వామి ,అరవింద్ ,లక్ష్మణ్, భార్గవ్, గౌతం, రామ్, మహేష్, అంజి, రాజు, దిలీప్, అరుణ్, బన్నీ రాహుల్ ,రామ్ చరణ్, నిఖిల్, తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ సిద్ధి వినాయక నవరాత్రి ఉత్సవాల కార్యకలాపాలు కత్తి కార్తిక ఫౌండేషన్ ఆధ్వర్యంలో





దుబ్బాక, ఆగస్టు,31,(నగర నిజం): కత్తి కార్తిక ఫౌండేషన్ ఆధ్వర్యంలో శ్రీ సిద్ధి వినాయక స్వామివారి నవరాత్రి ఉత్సవాలు సందర్భంగా స్వామివారి పూజా కార్యక్రమాలు శ్రద్ధాభక్తులతో జరిపిన అనంతరం, చిన్న పిల్లల కోసం ఆటపాటల పోటీలు నిర్వహించబడినవి. పోటీల్లో విజయం సాధించిన వారికి బహుమతులు అందజేసిన కత్తి కార్తిక.అనంతరం బాణాసంచా కాల్చి ఉత్సాహంగా వేడుకలను జరుపుకున్నారు.
ఈ ఉత్సవాలు స్థానిక ప్రజల్లో ఆనందాన్ని కలిగించాయి.

# హనుమంత రెడ్డి పదవి విరమణ కార్యక్రమం




గజ్వేల్ ప్రజ్ఞాపూర్, ఆగస్టు ,31,(నగర నిజం): మున్సిపాలిటీ పరిధిలోని గజ్వేల్ పోలీస్ స్టేషన్లో స్పెషల్ బ్రాంచ్ లో విధులు నిర్వహించిన హనుమంత రెడ్డి పదవీ విరమణ చేయుచున్న సందర్భంలో వారిని సిద్దిపేటలోని పోలీస్ కన్వెన్షన్ సెంటర్లో కలిసి ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్ పంబాల శివకుమార్, జాలిగామ ఎంపీటీసీ రాజిరెడ్డి, పోలీస్ చిందం. సుభాష్ , మొహమ్మద్ పాషా , హనుమాన్ టెంట్ హౌస్ నర్సింలు మరియు అమర్ పాల్గొన్నారు.

# సూర్య నగర్ కాలనీలో వైభవంగా వినాయక ఉత్సవాలు

- ఐదో రోజుకు చేరుకున్న వేడుకలు
- భక్తులకు అన్నదానం నిర్వహించిన నిర్వాహకులు







హయత్ నగర్, ఆగస్టు,31(నగరం నిజం) హయత్ నగర్ డివిజన్ పరిధిలోని సూర్యనగర్ కాలనీ రోడ్ నెంబర్. 3 లో గల గణనాథుని మండపం వద్ద సూర్యనగర్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో అన్న ప్రసాద ధాత మాలోత్ లైలా బిచ్చు నాయక్ భక్తుల కోసం అన్న ప్రసాద వితరణ కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులు ,కమిటీ సభ్యులు, మాట్లాడుతూ ప్రజలందరూ ఆరోగ్యంగా ఉండాలని, ఆ గణనాథుని దీవెనలు ఎల్లవేళలా ప్రతిఒక్కరిపై ఉండాలని కోరుకున్నట్లు వారు తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో దేవిరెడ్డి కమల సుధీర్ రెడ్డి, స్థానిక కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి, సింగిరెడ్డి మల్లీశ్వరి రెడ్డి, కాలనీవాసులు అనంతల వెంకటేష్ గౌడ్, బోర్ర జైపాల్ రెడ్డి, మారెడ్డి చంద్రారెడ్డి, గంటా శ్రీనివాసరెడ్డి, ఆకుల శ్రీనివాస్, తంగేళ్ల సంజీవరెడ్డి, ఏనుగు నరసింహారెడ్డి, మద్ది రాజేందర్ రెడ్డి , కాలనీవాసులు, మహిళలు, యువకులు, పిల్లలు,అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ అన్న ప్రసాద వితరణ కార్యక్రమంలో వచ్చిన భక్తులందరికీ అన్న ప్రసాదం వడ్డించిన కాలనీ సభ్యులకు అనంతల వెంకటేష్ గౌడ్ కాలనీ తరఫున ధన్యవాదాలు తెలియజేశారు.

# -గజ్వేల్ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ - - సోషల్ మీడియా కో ఆర్డినేటర్‌గా శ్రవణ్ రెడ్డి-



మర్కుక్ మండలం, ఆగస్టు ,31,(నర నిజం): తెలంగాణ రాష్ట్ర యువజన కాంగ్రెస్ గజ్వేల్ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ – కో ఆర్డినేటర్ గా నూతనంగా నియమించబడిన మర్కుక్ గ్రామానికి చెందిన శ్రవణ్ కుమార్ రెడ్డి ని తెలంగాణ రాష్ట్ర యువజన కాంగ్రెస్ నియమించింది..శ్రవణ్ రెడ్డిపై నమ్మకం ఉంచి గజ్వేల్ నియోజకవర్గ కో ఆర్డినేటర్ గా నియమించిన రాష్ట్ర యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు జక్కిడి శివ చరణ్ రెడ్డి కి ,నేషనల్ సోషల్ మీడియా ఇంచార్జ్ మను జైన్ కి,రాష్ట్ర యువజన కాంగ్రెస్ సోషల్ మీడియా కన్వీనర్ వంగా లక్ష్మీకాంత్ రెడ్డికి ధన్యవాదాలు తెలియచేసారు.. మీరు నాపై ఉంచిన నమ్మకాన్ని తప్పకుండా నిలబెట్టుకుంటా అని శ్రవణ్ రెడ్డి సూచించారు.

# శ్రీ గణనాథ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అన్నదాన మహోత్సవం

- అతిథిగా యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు జెక్కిడి శివచరణ్ రెడ్డి
- 21 ఏళ్లుగా కొనసాగుతున్న గణనాథుని ప్రతిష్ట ఉత్సవాలకు అభినందనలు
- అన్నదాతలు, విగ్రహ దాతలు, ఇతర దాతలు సహకారంతో విజయవంతమైన కార్యక్రమం

















హయత్ నగర్, ఆగస్టు 31 (నగర నిజం):ఎల్బీనగర్ నియోజకవర్గం హయత్ నగర్ డివిజన్ పరిధిలోని రాఘవేంద్ర నగర్ కాలనీ రోడ్ నెంబర్ 2లో శ్రీ గణనాథ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గణేష్ చతుర్థి ఉత్సవాల సందర్భంగా ఆదివారం అన్నదాన కార్యక్రమం అంగరంగ వైభవంగా జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలంగాణ రాష్ట్ర యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు జెక్కిడి శివచరణ్ రెడ్డి హాజరై అన్నదానాన్ని ప్రారంభించారు. అనంతరం ఆయనకు శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 21 సంవత్సరాలుగా ఏకధాటిగా గణనాథుని ప్రతిష్ట కార్యక్రమాలు నిర్వహిస్తున్న అసోసియేషన్ సభ్యులు విశేషమైన సేవా భావంతో ముందుకు వస్తున్నారని కొనియాడారు. యువత చెడు దారులు పట్టకుండా మంచి మార్గంలో నడవడానికి ఇలాంటి కార్యక్రమాలు ఆచరణలో దోహదం చేస్తాయని, హిందూ ధర్మ ఐక్యతను బలపరచడంలో గణనాథుని ఉత్సవాలకు ప్రత్యేక స్థానం ఉందని అన్నారు.కమిటీ సభ్యులు మాట్లాడుతూ మా కాలనీ ప్రజల ఐకమత్యం వల్లే ఇలాంటి కార్యక్రమాలు ఘనంగా జరుగుతున్నాయని, భవిష్యత్తులో మరిన్ని సామాజిక సేవా కార్యక్రమాలు చేపట్టాలని సంకల్పించామని తెలిపారు. స్థానిక ప్రజలందరి సహకారంతో గణనాథ ఉత్సవాలు విజయవంతంగా జరుగుతున్నాయని, ప్రతి ఇంటి వారు స్ఫూర్తిగా ముందుకు వస్తున్నారని అన్నారు.ఈ గణనాథ ఉత్సవాలకు అన్నదాతగా చేబ్రోలు చందన సాయి, గణేష్ విగ్రహ దాతగా సుంకరి రాజ్ రాజమానిక్ రెడ్డి సేవలు అందించారు. అలాగే ఆడమ సాయి సాకేత్ రెడ్డి, లోకేష్ కొప్పర, లింగం హేమంత్ ప్రవీణ్ కుమార్, కొంతం రవికుమార్, మౌనిక కుటుంబ సభ్యులు సహకరించి కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. వీరందరిని కమిటీ సభ్యులు ఘనంగా సన్మానించి అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మహిళలు, యువకులు, కాలనీవాసులు ఎంతో ఉత్సాహంగా పాల్గొని గణనాథుని కటాక్షం పొందారు. భక్తుల సందడి, భక్తి గీతాలు, హారతలతో కార్యక్రమం మరింత ఉత్సాహంగా సాగింది.

Edited & printed and owner,publisher Yela purushotham,(Regd): H-No 11-21-890,Ntr Nagar,L.B nagar saroor nagar mandal,Rangareddy-Dist,500074, printed Y.p.s publication H-No 11-21-890,Ntr Nagar,L.B nagar, saroor nagar mandal,Rangareddy-Dist,TELANGANA-500074, Editor Yela purushotham.(H.O) : plot no:31,H-No 1-13,kuntloor road,Near hayathanagar,abdullapur mettu mandal,rangareddy dist,TELANGANA-501505,
RNI NO: APTEL/2013/54450.(PRGI) .PH NO:8247467562 Email; nagaranijam@gmail.com.Whatsapp no : 8247467562,WEBSITE: WWW.NAGARANIJAM.COM.TELANGANA STATE

# శ్రీరామ్ నగర్ కాలనీలో ఘనంగా అన్న సమారాధన కార్యక్రమం








పెద్ద అంబర్ పేట్,శ్రీరామ్ నగర్, ఆగస్టు 31 (నగర నిజం): శ్రీరామ్ నగర్ కాలనీలో 16వ వినాయక నవరాత్రి ఉత్సవాలలో భాగంగా ఆదివారం రోజున అన్న సమారాధన కార్యక్రమం అంగరంగ వైభవంగా నిర్వహించారు. కాలనీవాసులు కుటుంబ సమేతంగా పాల్గొని భక్తిశ్రద్ధలతో కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.ఈ అన్న సమారాధన కార్యక్రమానికి స్థానిక వైకే ల్యాబ్స్ అధినేత వెంకట రమణ దాతగా వ్యవహరించి సమారాధనను మరింత విశిష్టంగా నిలిపారు. ఈ సందర్భంగా కాలనీలో చిన్నపిల్లల నుండి పెద్దల వరకు అందరూ భక్తి భావంతో భోజన కార్యక్రమంలో పాల్గొనడం విశేషంగా నిలిచింది.ఈకార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన చామ సంపూర్ణ విజయ్ శేఖర్ రెడ్డి దంపతులు, గ్యారల శ్రీనివాస్ గౌడ్, సాధు శ్రీనివాస్, వైకే లేబరేటరీస్ మేనేజర్ శివను కాలనీ అధ్యక్షులు, కార్యదర్శి, నిర్వాహకులు మరియు కాలనీవాసులు ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా అతిథులు మాట్లాడుతూ ...వినాయక నవరాత్రి ఉత్సవాలు సాంప్రదాయాలను, భక్తి విలువలను కొత్తతరాలకు పరిచయం చేసే వేదికలని అభిప్రాయపడ్డారు.అంతేకాకుండా కాలనీవాసులు మాట్లాడుతూ గత పదహారు ఏళ్లుగా ప్రతి సంవత్సరం వినాయక నవరాత్రి ఉత్సవాలను ఎంతో సాంప్రదాయబద్ధంగా, భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తున్నామని, ఇకపై కూడా అదే ఉత్సాహంతో కార్యక్రమాలను కొనసాగిస్తామని తెలిపారు. విఘ్నేశ్వరుడు కాలనీవాసులందరినీ ఆరోగ్యంగా, ఆనందంగా కాపాడాలని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో కాలనీవాసులు కమిటీ సభ్యులు , మహిళలు ,పిల్లలు యువకులు, తదితరులు పాల్గొన్నారు.

## భూలక్ష్మి నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మహా అన్నదాన కార్యక్రమం





ఎల్బీనగర్, ఆగస్టు,31(నగర నిజం) వనస్థలిపురం భూలక్ష్మి నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గణేష్ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించాము సుమారు 1000 మంది అన్న ప్రసాదం స్వీకరించారు అని జనరల్ సెక్రెటరీ పొనుగుపాటి రవి కిరణ్ తెలియజేశారు. ప్రతి సంవత్సరం ఇక్కడ ఈ నవరాత్రి ఉత్సవాలు అంగరంగ వైభవంగా నిర్వహిస్తుంటాము అని తెలియజేశారు మహిళా సంఘం వెల్ఫేర్ మెంబర్ అంజలి గౌడ్ మాట్లాడుతూ అన్ని పండుగలలో కెల్లా మొదటగా నిర్వహించే పండగ గణేష్ నవరాత్రి ఉత్సవాలు ఆ తర్వాత మిగతా పండుగలు జరుపుకునే ఆనవాయితీ యావత్ భారతదేశం మొత్తంలో నిర్వహించడం జరుగుతోంది. ఈ కాలనీలో ప్రతి సంవత్సరం భక్తిశ్రద్ధలతో, పూజా కార్యక్రమాల నిర్వహణ ఉదయం సాయంత్రం నిర్వహణ ఉంటుంది. ఈ కార్యక్రమంలో జనరల్ సెక్రెటరీ పొనుగుపాటి రవికిరణ్ ఉపాధ్యక్షులు శ్రీధర్, జాయింట్ సెక్రెటరీ దామోదర్ రెడ్డి, మహిళా సంఘం వెల్ఫేర్ నెంబర్ అంజలి గౌడ్,విజయ రాగి, కాలనీ సభ్యులు భక్తులు తదితరులు పాల్గొన్నారు

## శ్రీ గణనాథ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యములో ఘనంగా వినాయక ఉత్సవాలు

- మహా అన్న ప్రసాద కార్యక్రమం




ఎల్బీనగర్, ఆగస్టు,31(నగర నిజం) వనస్థలిపురం లో శ్రీ గణనాథ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యం భూలక్ష్మి నగర్ లో గణేష్ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించాము సుమారు 1000 మంది అన్న ప్రసాదం స్వీకరించారు అని రాంప్రకాష్ తెలియజేశారు. ప్రతి సంవత్సరం ఇక్కడ ఈ నవరాత్రి ఉత్సవాలు అంగరంగ వైభవంగా నిర్వహిస్తుంటాము అని తెలియజేశారు మహిళా సంఘం వెల్ఫేర్ మెంబర్ అంజలి గౌడ్ మాట్లాడుతూ అన్ని పండుగలలో కెల్లా మొదటగా నిర్వహించే పండగ గణేష్ నవరాత్రి ఉత్సవాలు ఆ తర్వాత మిగతా పండుగలు జరుపుకునే ఆనవాయితీ యావత్ భారతదేశం మొత్తంలో నిర్వహించడం జరుగుతోంది. ఈ కాలనీలో ప్రతి సంవత్సరం భక్తిశ్రద్ధలతో, పూజా కార్యక్రమాల నిర్వహణ ఉదయం సాయంత్రం నిర్వహణ ఉంటుంది. ఈ కార్యక్రమములో కాలనీ సభ్యులు భక్తులు తదితరులు పాల్గొన్నారు

## మహా గాయత్రి కాలనీలో మహా అన్నదాన కార్యక్రమం

- ముఖ్యఅతిథిగా హయత్ నగర్ డివిజన్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి
- అన్నదాతలు: రఘునాథ్ ప్రసాద్, శంకర్ రాథోడ్, శ్రీదేవి హరి, మంగులాల్, సోమయ్య చారి




ఎల్బీనగర్, ఆగస్టు, 31(నగర నిజం) గణేష్ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా జిహెచ్ఎంసి లేఔట్ మహా గాయత్రి కాలనీలో మహా అన్నదాన కార్యక్రమం నిర్వహణ ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హయత్ నగర్ డివిజన్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి హాజరు ఆయన మాట్లాడుతూ హయత్ నగర్ డివిజన్లో ప్రతి కాలనీలో విఘ్నేశ్వరుని వేడుకలు జరుపుకుంటున్నందుకు ఎంతో సంతోషంగా ఉంది , ఐకమత్యం సోదర భావాన్ని పెంపొందించి భక్తి భావాన్ని పెంపొందించే, ఈ పండుగను జరుపుకుంటున్నందుకు సంతోషాన్ని వ్యక్తపరిచారు, అన్నదాన కార్యక్రమంలో సుమారు వెయ్యి మంది అన్న ప్రసాదం స్వీకరించారు. అని మహా గాయత్రి కాలనీ జనరల్ సెక్రటరీ మాలిగా లింగం తెలియజేశారు. అధ్యక్షులు దేవ్ సింగ్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం గణనాథుని ఉత్సవాలు ఇదే తరహాలో జరుపుకుంటాము ఆయన ఆశీస్సులు మా కాలనీ ప్రజలపై ఉండాలని తెలియజేశారు ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు ఉప అధ్యక్షులు చుక్కారెడ్డి, భగవంతు గౌడ్, మధు, రంగారెడ్డి, రఘునాథ్ ప్రసాద్, శ్రీనివాస్ యాదవ్,, సోమయ్య చారి, చిన్నకోటయ్య, రమేష్ వేణుగోపాల్ రెడ్డి, శ్రీదేవి, రేష్మ, సుజాత, కా లనీవాసులు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## గణపయ్యకి ప్రత్యేక పూజలు చేస్తున్న టిఆర్ఎస్ పార్టీ మండల యువజన అధ్యక్షుడు కడాల శ్రీశైలం,



షాద్నగర్ ప్రతినిధి ఆగస్టు 31 నగర నిజం కొత్తూరు మండల పరిధిలోని ఎస్బి పల్లి గ్రామంలో మండల్ యువజన అధ్యక్షుడు కడాల శ్రీశైలం ఆధ్వర్యంలో ఐదో రోజు సందర్భంగా గణనాథునికి ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారికి తీర్థప్రసాదాలు అందించి స్వామి వారు చల్లగా చూడాలని తెలిపారు ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు నాయకులు యువకులు కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్యనగర్‌లో ఐదవ రోజు విజయ గణపతి దేవాలయంలో ఘనంగా గణపతి పూజా కార్యక్రమాలు



ఆర్యనగర్, ఆగస్టు ,31 (నగర నిజం) : ఆర్యనగర్‌లోని శ్రీ విజయ గణపతి టెంపుల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఐదవ రోజు గణనాథునికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఆలయ ప్రాంగణం భక్తులతో నిండిపోగా గణనాథుని నామస్మరణలతో మారుమ్రోగింది. ఈ సందర్భంగా ముఖ్య అతిథులుగా చిలకలగూడ ఏసిపి శశాంక్ రెడ్డి, లాలాగూడ పోలీస్ స్టేషన్ అడ్మిన్ ఎస్సై లింగరాజు హాజరై స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆలయ నిర్వాహకులతో కలిసి భక్తులతో సమాగమమై ఆశీస్సులు అందుకున్నారు.కార్యక్రమంలో విజయ గణపతి టెంపుల్ అసోసియేషన్ సభ్యులు దానంద్, హరికృష్ణ, నరహరి, చంద్రమౌళి, హేమంత్, అమర్ తదితరులు చురుకుగా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. భక్తుల కోసం అన్నప్రసాద వసతులు కల్పించడంతో ఆలయ వాతావరణం ఉత్సాహభరితంగా మారింది.

## గణేష్ నిమజ్జనంలో పాల్గొన్న ఇంద్రపాలనగరం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు,సింగనబోయిన,గణేష్



రామన్నపేట,నగర నిజం ఆగస్టు 31 .యాదాద్రి భువనగిరి జిల్లా రామన్నపేట మండలం గ్రామం ఇంద్రపాలనగరంలో బొడ్రాయి దగ్గర,గణేష్ నిమజ్జనంలో పాల్గొన్న కాలనీవాసులు ఆటపాటలతో డ్యాన్స్,చేయడం, జరిగింది, ఈకార్యక్రమంలోకాంగ్రెస్,పార్టీ,ఇంద్రపాలనగరం అధ్యక్షులు సింగన బోయిన గణేష్,ఆధ్వర్యంలో నిమజ్జనం జరిగింది, ఈకార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్నవారు, బిజెపి మాజీ వార్డ్ నెంబర్ రాజన్నగారి రమేష్,పాల సంఘం మాజీ చైర్మన్ సింగన బోయిన దాసు, వెంకటేష్, సత్యనారాయణ, మాజీ,మార్కెట్ డైరెక్టర్ దశరథ, మల్లయ్య, ఐలయ్య,నరసింహ, గణేష్,దినేష్,దగ్గుల,వెంకటేష్ నక్క,వెంకటేష్, దీక్షిత్,చింటూ,మనోజ్,చరణ్,కార్తీక్,తదితరులుపాల్గొన్నారు..



తెలంగాణ ప్రభుత్వ విప్ (ఆలేరు,శాసనసభ్యులు) బిర్లా ఐలయ్య సార్ ను యాదాద్రి భువనగిరి జిల్లా, రామన్నపేట, స్టార్ 9 న్యూస్, కరస్పాండెంట్ భూతం..శ్రీకాంత్,మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది...

# లష్కర్ గూడలో నవయువ క్రాంతి యువజన సంఘం ఆధ్వర్యంలో వినాయకునికి ప్రత్యేక పూజలు

- ప్రత్యేక పూజలు పాల్గొన్న వ్యవస్థాపక అధ్యక్షుడు ఇరుగు యాదయ్య



అబ్దుల్లాపూర్ మెట్, ఆగస్టు 31 (నగర నిజం) :రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం నియోజకవర్గం అబ్దుల్లాపూర్ మెట్ మండలంలోని లష్కర్ గూడ గ్రామంలో నవయువ క్రాంతి యువజన సంఘం ఆధ్వర్యంలో వినాయక నవరాత్రి ఉత్సవాలు అంగరంగ వైభవంగా కొనసాగుతున్నాయి. ప్రతి రోజు భిన్నమైన అలంకరణలతో వినాయకుడిని అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహిస్తూ భక్తులను ఆకర్షిస్తున్నారు. ఈ ఉత్సవాల ఐదో రోజు సందర్భంగా వినాయకుడికి ప్రత్యేక పూజలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నవయువ క్రాంతి యువజన సంఘం వ్యవస్థాపకుడు, అధ్యక్షుడు ఇరుగు యాదయ్య తన కుటుంబ సభ్యులతో కలిసి వినాయకుడిని ఆరాధించారు. అలాగే గుండె ఉషయ్య కుటుంబ సభ్యులు కూడా ప్రత్యేక పూజలు చేసి వినాయకుడి కృపకు పాత్రులయ్యారు. పూజా కార్యక్రమంలో గ్రామంలోని భక్తులు, సంఘం కార్యవర్గ సభ్యులు, యువత, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. భక్తులు ఉత్సాహంగా వినాయకుని భజనలు ఆలపిస్తూ ఆధ్యాత్మిక వాతావరణాన్ని నెలకొల్పారు. నిర్వాహకులు మాట్లాడుతూ వినాయక నవరాత్రి ఉత్సవాలను ప్రతిరోజూ ప్రత్యేక కార్యక్రమాలతో మరింత వైభవోపేతంగా కొనసాగిస్తామని తెలిపారు. అంతేకాకుండా రాబోయే రోజుల్లో సాంస్కృతిక కార్యక్రమాలు, అన్నప్రసాదం, భక్తి కచేరీలు వంటి విశేషాలు కూడా ఏర్పాటు చేయనున్నట్లు నిర్వాహకులు వెల్లడించారు.

# డిగ్నిటీ కాలనీలో సీసీ కెమెరాల ప్రారంభం

## సురక్ష సేవా సంఘం సేవలు ప్రశంసనీయం

- ఒక సీసీ కెమెరా వందమందితో సమానం ఇన్స్పెక్టర్ అశోక్ రెడ్డి
- కాలనీ భద్రత కోసం సురక్ష సేవా సంఘం వినూత్న అడుగు
- గోపిశంకర్ యాదవ్ మా పాలిట దేవుడు కాలనీ వాసులు
- సీసీ కెమెరాలు ప్రారంభించిన అబ్దుల్లాపూర్మెట్ పోలీస్ ఇన్స్పెక్టర్ అశోక్ రెడ్డి




అబ్దుల్లాపూర్ మెట్, ఆగస్టు ,31 (నగర నిజం) :అబ్దుల్లాపూర్ మెట్ మండల పరిధిలోని డబుల్ బెడ్రూం డిగ్నిటీ కాలనీలో సురక్ష సేవా సంఘం ఆధ్వర్యంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి ప్రారంభోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా అబ్దుల్లాపూర్ మెట్ పోలీస్ ఇన్స్పెక్టర్ అశోక్ రెడ్డి హాజరై కెమెరాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ "ఒక సీసీ కెమెరా వందమంది వ్యక్తుల కంటే సమానమని చెప్పవచ్చు. సీసీ కెమెరాల సహాయంతో నేర నియంత్రణ, సైబర్ నేరాలు, మాదక ద్రవ్యాల వినియోగం వంటి అంశాలను అరికట్టడమే కాకుండా సమాజంలో భద్రతా వాతావరణాన్ని నెలకొల్పడం సాధ్యమవుతుంది" అన్నారు. సమాజ భద్రత కోసం ఇలాంటి కార్యక్రమాలు తీసుకుంటున్న సురక్ష సేవా సంఘం సేవలు అభినందనీయం అని ఆయన ప్రశంసించారు. ఈ సందర్భంగా కాలనీ వాసులు మాట్లాడుతూ "మా కాలనీ ప్రారంభమైనప్పటి నుండి ఎల్లప్పుడూ మాకు తోడ్పాటుగా నిలుస్తూ, ప్రతి సమస్యలో ముందుండే సురక్ష సేవా సంఘం అధ్యక్షుడు గోపిశంకర్ యాదవ్ మా పాలిట దేవుడే" అని కొనియాడారు. కాలనీలో పిల్లల భద్రత, మహిళల రక్షణ, రాత్రి వేళల్లో పహారా విధులు నిర్వహణలో కూడా సీసీ కెమెరాలు ఎంతో ఉపయోగపడతాయని అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో సెక్టార్ ఎస్ఐ మాధవరావు, జిహెచ్ఎంసి వర్క్ ఇన్స్పెక్టర్ మహ్మద్ సాదిక్, సురక్ష సేవా సంఘం సభ్యులు, డబుల్ బెడ్రూం డిగ్నిటీ కాలనీ అసోసియేషన్ సభ్యులు, పెద్ద ఎత్తున మహిళలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.




# విఘ్నాలన్ని తొలగి.. వెలుగులు నిండాలి

- విఘ్నేశ్వరుని ఆశీస్సులు గ్రామ ప్రజలపై ఉండాలి
- భక్తి,శ్రద్ధలతో వినాయకచవితి ఉత్సవాలను జరుపుకోవాలి
- ఎస్వీ ఇన్ ప్రా డెవలపర్స్ చైర్మన్ మంచిరెడ్డి నరసింహ రెడ్డి
- వివేకానంద యూత్ గణనాధుని సన్నిధిలో అన్నదానం




ఇబ్రహీంపట్నం, ఆగస్టు 31 ( నగరనిజం ) : ప్రతి ఒక్కరి జీవితంలో విఘ్నాలన్ని తొలగి వెలుగులు నిండాలని... మహాగణపతి ఆశీస్సులు ఎలిమినేడూ గ్రామ ప్రజలపై ఉండాలని ఎస్వీ ఇన్ ఫ్రా డెవలపర్స్ చైర్మన్ మంచిరెడ్డి నరసింహ రెడ్డి ఆకాంక్షించారు. వినాయకచవితి నవరాత్రి ఉత్సవాలలో భాగంగా ఇబ్రహీంపట్నం మండల పరిధిలోని ఎలిమినేడూ గ్రామంలో వివేకానంద యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నెలకొల్పిన గణనాధుని ఆదివారం మంచిరెడ్డి నరసింహ రెడ్డి దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం సన్నిధిలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మంచిరెడ్డి నరసింహ రెడ్డి మాట్లాడుతూ... గణనాధుని ఆశీస్సులు గ్రామ ప్రజలపై ఉండాలని అందరికీ మంచి జరగాలని వారు ఆకాంక్షించారు. భక్తి,శ్రద్ధలతో వినాయకచవితి ఉత్సవాలను జరుపుకోవాలన్నారు. ఆ గణనాధుని ఆశీస్సులతో ఈ ఏడాది పాటు వర్షాలు సమృద్ధిగా కురవాలని, పాడిపంటలు సమృద్ధిగా పండాలని, ప్రజలంతా అష్టఐశ్వర్యాలతో సుభిక్షంగా ఉండాలని ఆ గణనాధున్ని ఆకాంక్షించారు. ఆ గణనాధుని ఆశీర్వాదతో ప్రకృతి కరుణించి వాతావరణం అనుకూలించి ప్రజలంతా సుఖ,సంతోషాలతో అష్టైశ్వర్యాలతో జీవించాలని కోరారు. కులమతాలకతీతంగా జరుపుకునే వినాయకచవితి నవరాత్రి పూజలు ఫలించి ప్రజల కోరికలు నెరవేరాలని ఆయన ఆకాంక్షిస్తున్నట్లు తెలిపారు. ఆ విఘ్నేశ్వరుని దయతో ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని కోరినట్లు పేర్కొన్నారు. ప్రతి సంవత్సరం గణేష్ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా అన్నదానం ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. అన్నదానం చేయడంలో ఎంతో పుణ్యం ఉంటుందన్నారు. అన్నదానం మహాదానం అన్నారు. అనంతరం వివేకానంద యూత్ అసోసియేషన్ సభ్యులు మంచిరెడ్డి నరసింహ రెడ్డిని శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో వివేకానంద యూత్ అసోసియేషన్ సభ్యులు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

# దండుమైలారంలో దారుణ హత్య

- ప్రాణం తీసిన అన్నాతమ్ముళ్ల మధ్య భూ వివాదం
- 11 గుంటల భూమి విషయంలో పరస్పరం దాడులు
- మరో మహిళ పరిస్థితి విషయం
- దండుమైలారం గ్రామంలో ఉద్రిక్త పరిస్థితులు
- గ్రామంలో భారీగా మోహరించిన పోలీసులు




ఇబ్రహీంపట్నం, ఆగస్టు 31 ( నగరనిజం ): అన్నాతమ్ముళ్ళ మధ్య భూవివాదం దండుమైలారంలో తమ్ముడి దారుణ హత్యకు దారి తీసింది. 11 గంటల భూమి విషయంలో చెలరేగిన ఘర్షణ కొడవళ్ళు, గొడ్డల్లతో నరుక్కునే వరకు వెళ్ళింది. ఈ ఘర్షణలో ఒకటి ప్రాణం పోగా మరో మహిళ ప్రాణాపాయ స్థితిలో కొట్టుమిట్టాడుతుంది. పలువురికి తీవ్ర గాయాలతో ఆసుపత్రులు పాలయ్యారు. ఈ ఘటనతో దండుమైలారం గ్రామం ఒక్కసారిగా ఉలిక్కి పడింది. ఇరు వర్గాల ఒకరిపై ఒకరు పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసుకోగా గ్రామంలో ఉధృత పరిస్థితులు నెలకొన్నాయి. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా పోలీసులు భారీగా మోహరించారు. ఈ ఘటనకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్ పరిధిలోని దండుమైలారం గ్రామానికి చెందిన గుడేటి జంగయ్య అనే వ్యక్తికి గ్రామంలోని సర్వేనెంబర్ 156, 158, 159లో 18 ఎకరాల 12 భూమి ఉంది. ఈ భూమిని తన కుమారులు గుడేటి నరసింహ, గుడేటి మల్లయ్య, గుడేటి యాదయ్య, గుడేటి జంగయ్యలకు ఒక్కో భాగానికి నాలుగు ఎకరాల 23 గుంటల భూమి చొప్పున పంపకాలు జరుగాయి. అయితే గుడేటి మల్లయ్య, గుడేటి జంగయ్య అనే కొడుకులకు 11 గంటల భూమి తక్కువగా వచ్చింది. గుడేటి నరసింహ, గుడేటి యాదయ్యలకు అదనంగా 11 గుంటల భూమి ఉంది. ఈ విషయమై గత రెండు, మూడు సంవత్సరాలుగా వారి మధ్య గొడవలు జరుగుతున్నాయి. ఇటీవల ఇరువురు పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు కూడా చేసుకున్నారు. అయితే గుడేటి మల్లయ్య, గుడేటి జంగయ్య కుమారులు ఈ భూమి విషయమై నరసింహ, యాదయ్య వారసులను అడుగుతూనే ఉన్నారు. ఈ నేపథ్యంలో ఇరువురు పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసుకున్న తరుణంలో ఆదివారం గుడేటి నరసింహ, గుడి యాదయ్య వారసులు సదరు వివాదాస్పదమైన భూమిలోకి వెళ్ళి నాట్లు వేస్తున్నారు. ఈ విషయం తెలుసుకున్న గుడేటి మల్లయ్య, గుడేటి జంగయ్య వారసులు బాలరాజు, ధనరాజు, వెంకటరాజు, పావని, మంజుల అడ్డుకునేందుకు అక్కడకు వెళ్లారు. దాంతో ఒక్కసారిగా గుడేటి నరసింహ, గుడేటి యాదయ్య వారసులైన గులేటి బాలరాజు, శ్రీశైలం, యాదయ్య, లింగస్వామి, ప్రసాద్, పద్మ, అర్చన, దేవకమ్మ, పారిజాతలు కలిసి ఒక్కసారిగా గుడేటి బాలరాజుపై గొడ్డళ్లు, కొడవళ్ళతో విరుచుకుపడ్డారు. విచక్షణ రహితంగా నరికి దాడి చేయగా బాలరాజు అక్కడికక్కడే తీవ్ర గాయాలతో మృతిచెందాడు. బాలరాజుపై జరుగుతున్న దాడిని అడ్డుకోబోయిన బాలరాజు తమ్ముని భార్య మంజులకు తీవ్ర గాయాలు కాగా పరిస్థితి విషమంగా ఉంది. ఈ ఘర్షణలో గాయాల పాలైన వారు ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. గ్రామస్థుల నుండి వివరాలు సేకరించామని, పరస్పరం ఫిర్యాదులతో కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపడుతున్నట్లు ఇబ్రహీంపట్నం ఏసీపీ కేపీవీ రాజు తెలిపారు.

# తొండుపల్లి వద్ద టిప్పర్ లారీ బీభత్సం

**వ్యక్తి తలపై నుండి దూసుకెళ్లిన టిప్పర్**

**అక్కడికక్కడే మృతి**

**మృతుడు కొత్తూరు లోని కుమ్మరిగూడ కు చెందిన బండారు రాజేష్ గౌడ్ గా గుర్తించిన పోలీసులు**







రాజేంద్రనగర్, ఆగస్టు 31(నగరనిజం ప్రతినిధి):రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలం లోని తొండుపల్లి వద్ద ఓ టిప్పర్ లారీ బీభత్సం సృష్టించింది. రాంగ్ రూటులో దూసుకు వచ్చిన టిప్పర్ లారీ ముందుగా వెళుతున్న ద్విచక్ర వాహనాన్ని ఢీ కొట్టి ఈడ్చుకెళ్లడం తో అతను అక్కడికక్కడే మృతి చెందాడు. తీవ్ర విషాదాన్ని నింపిన ఈ ఘటన తొండుపల్లి ఫ్లై ఓవర్ పై ఆదివారం రాత్రి చోటుచేసుకుంది. శంషాబాద్ రూరల్ ఇన్స్పెక్టర్ నరేందర్ రెడ్డి కథనం ప్రకారం ఈ ప్రమాదానికి సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. రంగారెడ్డి జిల్లా కొత్తూరు మండలం లోని కుమ్మరిగూడ గ్రామానికి చెందిన మృతుడు బండారు రాజేష్ గౌడ్ (33) ఇటీవల శంషాబాద్ వద్ద ఓ స్నాక్స్ సెంటర్ ఏర్పాటు చేశాడు. ఈ నేపథ్యంలో ప్రతిరోజు మాదిరిగానే ఆదివారం రాత్రి శంషాబాద్ లోని స్నాక్స్ సెంటర్ ను మూసివేసి తన ద్విచక్ర వాహనం టీవీఎస్ జూపిటర్ నంబర్ టీఎస్ 07, ఎఫ్ టి 8216 పై ఇంటికి బయలుదేరాడు. అయితే శంషాబాద్ సమీపం లోని తొండుపల్లి ఫ్లైఓవర్ మీదకు చేరుకోగానే అదుపుతప్పిన వేగంతో దూసుకొచ్చిన టిప్పర్ లారీ (నంబర్ టీఎస్ 07, యూజే 8791) అదుపుతప్పి ద్విచక్ర వాహనాన్ని ఢీ కొట్టి ముందుకు ఈడ్చుకు వెళ్ళింది. ఈ ప్రమాదం టిప్పర్ లారీ తలపై నుండి దూసుకెల్లడంతో రాజేష్ గౌడ్ అక్కడికక్కడే ప్రాణాలు విడిచాడు. ఈ నేపథ్యంలో మృతుడి కుటుంబ సభ్యులు శంషాబాద్ రూరల్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో ఘటనా స్థలాన్ని సందర్శించిన శంషాబాద్ రూరల్ పోలీసులు.... మృతదేహాన్ని స్వాధీనం చేసుకొని పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా ఆసుపత్రికి తరలించారు. మరోవైపు ప్రమాదానికి కారకుడైన టిప్పర్ లారీ డ్రైవర్ సంజయ్ సింగ్ పై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని మృతుడి కుటుంబ సభ్యులు ఫిర్యాదు చేసినట్లు సీఐ నరేందర్ రెడ్డి తెలిపారు. ఈ మేరకు టిప్పర్ డ్రైవర్ ను అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ నరేందర్ రెడ్డి వెల్లడించారు.



# ఎల్బీనగర్ లో గణేష్ నిమజ్జనానికి తీసుకెళ్తున్న చిన్నారులు